


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

బుధవారం 25 డిసెంబర్ 2024 | 14 పేజీలు




## క్రిస్మస్ వేడుకలకు

# ముస్తాబైన చర్చిలు



- విద్యుత్ దీపాలతో అలంకరణ..
- క్రిస్మస్ సంబరాలకు సిద్ధమైన క్రైస్తవులు
- నేడే క్రిస్మస్ పర్వదినం

2లో

సూర్య మెట్‌పల్లి:-

యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్. ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ ఇది. క్రైస్తవులు ఈ పండగను ఎంతో పవిత్రంగా భావిస్తారు. యేసుక్రీస్తు జన్మించి రెండు వేల సంవత్సరాలు దాటిన ఆయన కరుణమయునిగా, దయమయునిగా ఆయన క్రైస్తవుల ఆరాధనలు అందుకుంటున్నాడు. డిసెంబర్ మొదటి వారం నుండే క్రైస్తవుల గృహాల్లో చర్చిలలో క్రిస్మస్ సందడి నెలకొంటుంది.

## నిర్ణిత గడువులోగా పనులు పూర్తి చేయని

# కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి



- స్మార్ట్ సిటీ పనులపై ప్రజలకు స్పష్టత ఇవ్వండి
- సర్కారీ ఆసుపత్రుల దుస్థితి ఇక మారదా?
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీరు రెండు కళ్లుగా భావించాలి
- కొందరు అధికారులు ఒంటి కన్నుతోనే వ్యవహరిస్తున్నారు
- వంట గ్యాస్ పైనే 'మధ్యాహ్న భోజనం' వండాల్సిందే
- కూలీలకు 100 రోజులు ఎందుకు పని కల్పించలేకపోతున్నారు?
- దిశ' సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో



## విద్యార్థులకు నాణ్యమైన

# భోజనం, విద్యను అందించాలి..

- విద్యార్థులతో నేరుగా మాట్లాడి సమస్యలను తెలుసుకున్న మంత్రి..
- కేజీబీవీ పాఠశాలను సందర్శించిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్..

సూర్య చిగురుమామిడి

విద్యార్థులకు నాణ్యమైన విద్యను నాణ్యమైన భోజనాన్ని అందించడంలో ఎలాంటి రాజీ పడొద్దని రాష్ట్ర రవాణా బీజీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులు ఆదేశించారు. చిగురుమామిడి మండల కేంద్రంలో మంగళవారం కేజీబీవీ పాఠశాలను మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. కేజీబీవి ఉపాధ్యాయులు సమ్మెలో ఉండటంతో విద్యార్థులు ఎదుర్కుంటున్న సమస్యల పై నేరుగా మంత్రి పొన్నం ప్రభాకర్ నేరుగా మాట్లాడి తెలుసుకున్నారు .పాఠశాలలో సగం మంది ఉపాధ్యాయులు సమ్మెలో ఉండగా విధుల్లో ఉన్న, అన్ని తరగతులు జరిగేలా చూడాలని



ఉపాధ్యాయులను ఆదేశించారు.ఇప్పటికే పూర్తైన పాఠాలను చదవడంతో పాటు ప్రాక్టీస్ చేయాలని విద్యార్థులకు సూచించారు.విద్యార్థుల పరీక్షలు సమీపిస్తుండటం,ఇంకా సిలబస్ పూర్తి కాకపోవడం దృష్ట్యా కేజీబీవీ ఉపాధ్యాయులు సమ్మె విరమించాలన మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని తక్షణమే సమ్మె విరమించి (మిగతా 2లో)



## రైతుల సంఖ్యకు అనుగుణంగా

# పీఏసీఎస్ లు ఏర్పాటు చేయాలి

- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - సహకార్ సే సమృద్ధిపై సమీక్ష

సూర్య రాజన్న సిరిసిల్ల

జిల్లాలోని రైతుల సంఖ్యకు అనుగుణంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ పథకం సహకార్ సే సమృద్ధి పై (మిగతా 2లో)



## కేంద్ర మంత్రివర్గం నుండి

# అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ డిమాండ్
- సిరిసిల్లలో జిల్లా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్‌లో పాల్గొన్న ఆది

2లో

సూర్య రాజన్న సిరిసిల్ల.



# క్రిస్మస్ వేడుకలకు ముస్తాబైన చర్చిలు

**సూర్య మెట్‌పల్లి:-**

ప్రపంచ వ్యాప్తంగా డిసెంబర్ 25న క్రైస్తవులు ఘనంగా నిర్వహించుకునే ఏసుక్రీస్తు పుట్టిన రోజు పండగ క్రిస్మస్ వేడుకలను జరుపుకునేందుకు కోరుట్ల,మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని క్రైస్తవులు సిద్ధమయ్యారు డివిజన్ కేంద్రంలోని సి ఎస్ ఐ, బేతనీయ ప్రార్ధన మందిరం, గ్లోరియస్, కృప ప్రార్థన మందిరం, బేతేలు ప్రార్థన మందిరం, క్రైస్ట్ చర్చ్ లతో పాటు కోరుట్ల, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రిస్మస్ ట్రీ లు, నక్షత్రాలు (స్టార్స్) ఏర్పాటు చేయడంతో చూపరులను ఆకట్టుకుంటున్నాయి.

క్రైస్తవుల్లో ప్రతి ఇంటి ఎదుట స్టార్ లను క్రిస్మస్ ట్రీ లను ఏర్పాటు చేసుకున్నారు. మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్ పరిధిలోని పలు చర్చిలలో 24 తేదీ అర్ధరాత్రి నుండే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారు. డిసెంబర్ 25వ తేదీన చర్చిలలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసే పండుగను సంబరంగా జరుపుకుంటారు. ఈ వేడుకలు నవంబర్ 25 తేదీ నుండి మొదలై డిసెంబర్ 25 తేదీ క్రిస్మస్ పండుగను నిర్వహించుకుని 30, 31 తేదీలలో ఉపవాస కూడికలు నిర్వహించి జనవరి ఒకటవ తేదీ నూతన సంవత్సర వేడుకలతో ముగుస్తాయని. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని. క్రైస్ట్ చర్చ్ పాస్టర్ సామ్యూల్ నాయక్, కోరుట్ల నియోజకవర్గ క్రిస్టియన్ అసోసియేషన్ లీడర్ బొద్దూరి సతీష్, ఇబ్రహీంపట్నం చర్చ్ పాస్టర్ ఆర్. గిద్యోన్, మల్లాపూర్ మార్క్ లు తెలిపారు.

## నెల నుండే క్యారల్స్ సందడి..

ప్రతీ సంవత్సరం క్రైస్తవులు నవంబర్ 25 వ తేదీ నుండి డిసెంబర్ చివరి వారం వరకు ప్రతి ఇంటికి తిరుగుతూ పిల్లలకు బహుమతులు,చాకోలేట్స్ పంచుతూ క్యారల్స్ నిర్వహిస్తారు.ఇది ఆనవాయితీగా వస్తోంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా క్రైస్తవులు డిసెంబర్ మొదటి వారం నుండి కేరళ నిర్వహిస్తూ ఇంటింటికి తిరుగుతూ చిన్నారులకు బహుమతులు అందజేస్తున్నారు.ప్రతి ఇంటిలో విందులో ఏర్పాటు చేసుకుంటూ క్రిస్మస్ ఆనందాన్ని వెలిబుచ్చుకుంటున్నారు.

## క్రిస్మస్ ట్రీ, కేక్స్, స్టార్స్ కు డిమాండ్


క్రీస్తు పుట్టుకను సూచించే నక్షత్ర నమూనాను పండుగకు ముందునుండే క్రైస్తవులు ఇంటి పై ఏర్పాటు చేసుకుంటారు. చర్చిలో కూడా బారి స్టార్ లు, క్రిస్మస్ ట్రీ, పశువుల పాక తో పాటు వివిధ అలంకారములతో చర్చిలను అందంగా తీర్చిదిద్దుతారు. ఈ నేపథ్యంలో మార్కెట్లో క్రిస్మస్ ట్రీ, క్రిస్మస్ స్టార్స్, శాంతాక్లాస్ డ్రెస్ లకు డిమాండ్ పెరిగింది. బేకరీలు కూడా క్రిస్మస్ కేక్ ల కోసం పెద్ద ఎత్తున ఆర్డర్లు స్వీకరించినట్లు తెలిపారు.

### నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయని

# కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోండి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో చేపట్టిన రోడ్ల నిర్మాణ పనుల్లో గడువు ముగిసినా పూర్తి చేయని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు.కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ 'దిశ' సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కార్పొరేషన్ మేయర్ సునీల్ రావు, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లు, కేంద్ర హోంశాఖ మంత్రి వ్యక్తిగత కార్యదర్శి ఆంధ్ర వంశీ ఐఏఎస్, కరీంనగర్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ వాజ్ పేయిసహా వివిధ శాఖల అధికారులంతా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండున్నర గంటలపాటు వాడివేడిగా సమావేశం జరిగింది. వివిధ శాఖలపై కేంద్ర మంత్రి క్షుణ్ణంగా సమీక్షించారు. ఆయా శాఖల లోటుపాట్లపై చర్చించారు. అధికారుల నిర్లక్ష్యంపై ఎప్పటికప్పుడు చురకలు వేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ కాంట్రాక్టర్లంతా సిండికేట్ గా మారి తమాషా చేస్తూ ప్రజలకు ఏళ్ల తరబడి ఇబ్బంది కలిగిస్తున్నారని మండిపడ్డారు. ఇకపై చూస్తూ ఊరుకోబోమని సిండికేట్ గా మారి గడువులోగా పనులు పూర్తి చేయని కాంట్రాక్టర్లకు 60 సీ కింద నోటీసులిచ్చి చర్యలు తీసుకోవాలని కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్య, వైద్య శాఖలకు నిధులిస్తున్నా, ప్రభుత్వ ఆసుపత్రులకు పైసలిస్తున్నా... వాటి పనితీరు మెరుగుపర్చుకోకపోవడంపైనా తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. వందల, వేల కోట్ల నిధులిస్తున్నా ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాటన్ లేదంటారు. మందుల్లేవంటారు. ఎక్స్ రే మిషన్ కరాబైందంటారు? దశాబ్దాలు మారినా సర్కార్ ఆసుపత్రుల తీరు మారదా? పేదలకు రోగమొస్తే ఏకైక దిక్కు ప్రభుత్వ ఆసుపత్రులే కదా.. వీటి తీరు మారకపోతే వాళ్ల ప్రాణాలు పోగొట్టుకోవాల్సిందేనా?. రోజూ పత్రికల్లో వార్తలొచ్చినా మీరు చలించరా?' అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల రూపురేఖలు మారాల్సిందేనని, లేనిపక్షంలో తగిన చర్యలు తప్పవని హెచ్చరికలు పంపారు. నేషనల్ హెల్త్ మిషన్ నియామకాల్లోనూ భారీ ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని వచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయిలో ఎంక్వేరీ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. మోదీ ప్రభుత్వం అర్హులందరికీ ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇస్తూ... కట్టెల పొయ్యి బాధ లేకుండా చేస్తుంటే... వందలాది మంది పిల్లలు చదువుకునే పాఠశాలల్లో కట్టెల పొయ్యిపై వంట చేస్తూ వారి ఆనారోగ్యాలను దెబ్బతీయడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఇకపై కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో ప్రయోగాత్మకంగా గ్యాస్ స్టవ్ పై మధ్యాహ్న భోజనం వండిపెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విభాగాలకు సంబంధించి ఏ శాఖలో చూసినా కేంద్ర నిధుల సపోర్ట్ చాలా ఎక్కువగా ఉంది. దీన్ని ఎవరూ కాదనలేని నిజం. గ్రామీణ వ్యవస్థకు మూలాధారమైన ఎన్నో కార్యక్రమాలకు సెంట్రల్ ఫండ్ ప్రాణం పోస్తుంది. పట్టణ ప్రాంతాల్లోని ప్రగతి పనులకు కూడా కేంద్రం ఇచ్చే పైసలే అండగా నిలుస్తున్నాయి. ఒక్క మాటలో చెప్పాలంటే.. ఇక్కడున్న చాలా శాఖల మనుగడకు కేంద్రం నిధులు ఆధారమవుతున్నాయి. ప్రభుత్వ అధికారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కళ్లుగా భావించాలి. కానీ కొందరు అధికారులు ఒంటి కన్నుతో చూస్తూ కేంద్ర పథకాల అమలుపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఇది బాధాకరం. అధికారులు, పాలకులు ఏదో మంచి చేస్తారనే భావనతో ప్రజలు ఎదురు చూస్తున్నారు. వాళ్లకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి. ఏ అధికారికైనా.. మీకు అటు కేంద్ర ప్రభుత్వం, ఇటు రాష్ట్ర ప్రభుత్వం రెండు సమానమనే భావన ఉండాలి. అంతిమంగా ప్రభుత్వ ఫలాలు ప్రజలకు చేరాలి. మనపైన ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకుంటారు. వాటిని మనం నెరవేర్చకుంటే మనం ఉండి.. ఏం లాభం.! నా వరకు మాత్రం నేనెప్పుడూ ప్రజల పక్షమే.. నేనెప్పుడూ ఒక లీడర్ లాగా ఫీల్ కాను. నేను కామన్ మ్యాన్ ని. ఇక్కడ గల్లీలో ఉన్నా ..అక్కడ ఢిల్లీలో ఉన్నా నా పార్లమెంట్ ప్రజల ప్రయోజనాలే నాకు ముఖ్యం. మొదట



ఎంపీగా ప్రజలు అవకాశం ఇస్తే అటు ఎంపీగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంత సేవ చేయాలో అంత సేవ చేశాను. అందుకే మళ్లీ ఇదే ప్రజలు ఇప్పుడు కేంద్ర మంత్రి హోదాలో నాకు అవకాశం ఇచ్చారు. ఈసారి మరిన్ని నిధులు తీసుకొచ్చి నా పార్లమెంట్ నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం స్మార్ట్ సిటీ కింద రూ.398 కోట్లు మంజూరు చేసినా పనులు ఎందుకు ఆలస్యమవుతున్నాయి? యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఎందుకు సమర్పించలేదు? మీరు యూసీ సమర్పించకపోవడంవల్లే కేంద్రం మిగిలిన నిధులు మంజూరు చేయడం లేదు. మీరు ఎంత తొందరగా యూసీ సమర్పిస్తే... అంత తొందరగా మిగిలిన రూ.70 కోట్ల నిధులను మంజూరు చేయిస్తా అని అన్నారు.ఎంపీ నిధుల అభివృద్ధి పనుల విషయంలో అనుకున్నంత ప్రోగ్రెస్ కనిపించడం లేదు. ఈ ఏడాదికి సంబంధించి ఐదు కోట్ల ఖర్చు విషయంలో ఇంకా అనుకున్న పురోగతి లేదు. ముఖ్యంగా రాజన్న సిరిసిల్ల జిల్లా విషయంలో మరి ఎందుకు నిధులను పక్కాగా వినియోగించలేకపోతున్నారు. ఇక్కడ అధికారులు కూడా ఉన్నారు. నాకున్న ఫీడ్ బ్యాక్ ప్రకారం ఎంపీ నిధులు అనేసరికి కొంచెం కావాలని ఆలస్యం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీని మీద నాకు క్లారిటీ ఇవ్వాలి. రెండు జిల్లాల్లో ఎంపీ నిధులతో చేపట్టిన పనుల పురోగతి ఏమిటి? గడువులోగా పనులెందుకు పూర్తి చేయలేకపోయారు?ఏయే చర్యలు తీసుకున్నారో తక్షణమే పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వండి అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మేయర్ సునీల్ రావు, కరీంనగర్ కలెక్టర్ పమేలా సత్పతి, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఓఎస్డీ వంశీ, కరీంనగర్ అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్ , శిక్షణ కలెక్టర్ అజయ్ యాదవ్, నగరపాలిక కమిషనర్ చాహత్ బాజ్ పేయ్, కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్, రెండు జిల్లాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం, విద్యను అందించాలి..

(మొదటి పేజీ తరువాయి)

విధుల్లోకి హాజరుకావాలని కేజీబీవీ సమ్మె చేస్తున్న రాష్ట్ర నాయకులతో విద్యాశాఖ ఉన్నతాధికారులతో ఫోన్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు.విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కేజీబీవీ పాఠశాలలో ప్రతి తరగతిలో విద్యార్థినులతో ముచ్చటించారు.ప్రభుత్వం డైట్ చార్జీలు పెంచిన తరువాత అందుతున్న ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైన భోజనం అందుతుందని మెనూ ప్రకారం కూరలు,ఇతర ఆహార పదార్థాలు అందుతున్నాయని విద్యార్థులు తెలిపారు.పాఠశాల వంటగదిని అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు.విద్యార్థులకు మధ్యాహ్నం వండిన వంటలు అన్నం కూరలను,అక్కడే ఉన్న కూరగాయలను పరిశీలించారు.వంటకు ఉపయోగించే వస్తువులు నాణ్యతలో రాజీ ఉండకూడదని ఆదేశించారు.విద్యార్థులకు అందుతున్న అరటి పండ్లను,కేజీబీవీ స్కూల్ పరిసరాలను పరిశీలించారు.స్కూల్ గ్రౌండ్ ఆవరణలో బుష్ క్లియరెన్స్ చేయాలని ఆదేశించారు.పాఠశాల పరిసరాల్లో మునగ,జామ,నిమ్మ ,కరివేపాకు తదితర ఉపయోగపడే మొక్కలు నాటాలని సూచించారు.ప్రహరీ గోడ వద్ద ఉన్న పిచ్చి చెట్లు తొలగించి శుభ్రం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి, చిట్టి మల్ల రవీందర్,వివిధ శాఖలఅధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సంఖ్యకు అనుగుణంగా పీఏసీఎస్ లు ఏర్పాటు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కమిటీ సభ్యులతో మంగళవారం కలెక్టర్, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాబార్డ్ డీడీఎం దిలీప్ పథకం పై వివరించారు. జిల్లాలో మొత్తం 24 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయని వెల్లడించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. నూతన పీఏసీఎస్ లు రైతుల సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని సూచించారు. వ్యవసాయానికి సంబంధించి అన్ని సేవలు పీఏసీఎస్ లలో రైతులకు మరింత మెరుగ్గా అందాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కో ఆపరేటివ్ అధికారి రామకృష్ణ,డీఆర్డీఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన అధికారి లత, పౌర సరఫరాల అధికారి వసంత లక్ష్మి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, కేడీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు, విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీసర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

పార్లమెంటు సమావేశాల సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అమిత్ షాను కేంద్ర మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ సమాన్ మార్చ్ లో పెద్ద సంఖ్యలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీలో రెండవ స్థానంలో,దేశానికి హోం మంత్రిగా ఉన్న అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. దేశంలోని బడుగు బలహీన వర్గాలు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ స్పందించకపోవడం దారుణమని విమర్శించారు. ప్రపంచం లోని అనేక దేశాల రాజ్యాంగాలను అవపోషణ చేసుకొని భారతదేశానికి ఒక గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహనీయున్ని చులకన చేస్తూ అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఇప్పటికే అసెంబ్లీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించామని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన తెలియజేస్తున్నామన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పేదల డబ్బును పెద్దలకు పంచిపెడుతోందంటూ విమర్శించిన ఆది శ్రీనివాస, అదాని దేశంలోనే రెండవ ధనవంతునిగా ఎలా ఎదిగాడో బిజెపి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్,మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప, పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్, కటకం మృత్యుంజయం, పట్టణ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ ,జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని వనిత తో పాటు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతి సభను విజయవంతం చేయండి

### - సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ సాయుధ పోరాట యోధుడు బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి పిలుపునిచ్చారు. మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని బద్దం ఎల్లారెడ్డి నగర్ జెండా చౌరస్తా వద్ద సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతి సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ మహత్తరమైన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలోకామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి పాత్ర అమోఘమైనదన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సింహం కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి నిజాం రజాకార్లతో, నరహంతక దొరలతో ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాడి న వ్యక్తి అని కొనియాడారు. భూమి కోసం, భుక్తి కోసం,నిజాం దొరల వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి పిలుపునిచ్చిన వారిలో బద్దం ఎల్లారెడ్డి అగ్రగన్యుడని వెల్లడించారు. ఆయన పోరాట స్ఫూర్తి తోటే 1978లో కామ్రేడ్ చెన్నమనేని రాజేశ్వరరావు ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిరిసిల్ల శివారులోని రాయిని చెరువులో ఇల్లు లేని నిరుపేదలందరికీ నివేశ స్థలాలు ఇవ్వాలని భూ పోరాటం చేసి, పేదలకు భూమి సాధించుకున్నామన్నారు. అలా సాధించు కున్న భూమికి బద్దం ఎల్లారెడ్డి నగర్ గా పేరు కూడా పెట్టుకున్నామని గుర్తు చేశారు. నివేశస్థలా లకు పట్టాలు ఇచ్చి 45 సంవత్సరాలు కావస్తున్న రిజిస్ట్రేషన్ హక్కులు ఇప్పటివరకు కల్పించకపోవ డంతో బి వై నగర్, సుందరయ్య నగర్, ఇంది రానగర్, పద్మనగర్, తారకరామ నగర్ లాంటి కార్మిక వాడల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొ ంటున్నారని ఆయన వాపోయారు. ఈ క్రమంలోనే కామ్రేడ్ బద్దం ఎల్లారెడ్డి 46వ వర్ధంతి సభలు బి వై నగర్ జండా చౌరస్తా వద్ద ఈనెల 30న ఉదయం పది గంటల కు ఘనంగా నిర్వహించేందుకు సిపిఐ పార్టీ ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు,సిపిఐ పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చాడా వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజక వర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి హాజరవుతా రని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై విజయవంతం చేయాలని పంతం రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుంటి వేణు, సీనియర్ నాయకులు నల్ల చంద్రమౌళి,గాజుల లింగం, నల్ల మార్కండేయులు కూరపాటి లక్ష్మన్, అజ్జ వేణు, మంత్రి చంద్రయ్య,కార్మిక వాడలోని ప్రజలు పాల్గొన్నారు.

## మిమిక్రీ ఆర్టిస్ట్‌కు సన్మానం

**సూర్య వేములవాడ**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, యువ కళావాహిని, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మన రవితేజను ఘనంగా సత్కరించారు. జానపద కళాకారుల సంఘానికి, కళాకారులకు చేస్తున్న సేవలను గుర్తిస్తూ సారిపల్లి కొండలరావు సౌజన్యంతో చెక్కపల్లి గ్రామ నివాసి తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన రవితేజకు నగదుతో పాటు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు సారేపల్లి కొండలరావు, సభ ప్రారంభకులు కేవీ రమణాచారి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షులు, గౌరవ అతిథులుగా అలేఖ్య పుంజాల, సంగీత నాటక అకాడమీ చైర్మన్, డైరెక్టర్ వెన్నెల సాంస్కృతిక సారధి చైర్మన్ దైవాజ్ఞ శర్మ, వంగ శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు సంచు లింగన్న, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి, యువ కళావాహిని అధ్యక్షురాలు విజయ, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళా అధ్యక్షురాలు కవిత, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం మహిళ ప్రధాన కార్యదర్శితో పాటు రాష్ట్ర కార్యదర్శులతో పాటు 33 జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. నగదు పురస్కార అవార్డు గ్రహీత తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన రవితేజ మాట్లాడుతూ ఈ అరుదైన సత్కారంతో నన్ను సత్కరించి గౌరవించినందుకు తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం గౌరవాధ్యక్షులు కెవి రమణ చారి, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం అధ్యక్షులు మంగ శ్రీనివాస్ గౌడ్ కు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంచు లింగన్నకి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు నాయి బ్రాహ్మణుల వినతి

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ రూరర్ నాయి బ్రాహ్మణ సభ్యులు శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం రెండో కళ్యాణకట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణలు టికెట్ కమిషన్ కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంగళవారం నాయి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వీలైనంత త్వరగా ఆలయ ఈవోతో మాట్లాడి రెండో కళ్యాణకట్ట సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.దేవస్థానం వారు ఆర్సీ నెం ఏ2/19/2014, 30-01-2014న ఇచ్చిన పత్రిక ప్రకటన ప్రకారము గా కులధృవీకరణపత్రను, జతచేసి దేవ స్థానం కార్యాలయంలో అప్పచెప్ప డం జరిగిందని, తలనీలాల టెండరుకు ముందు మమ్ముల్ని శ్రీరాజరాజేశ్వం స్వామి దేవస్తానం అధికారుల పిలుపు మేరకు దరఖాస్తు చేసుకున్నవారు దేవస్థానమునకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా 2వ కళ్యాణ కట్టలో తలనీలాలు తీయుట జరుగుతుందన్నారు. వచ్చిన వారందరూ కలిసికట్టుగా ఉండి నాయిబ్రాహ్మణ సేవాసంఘం రూరల్, అర్బన్ వేములవాడగా ఏర్పడడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పెద్దపెల్లి నరసయ్య, ప్రధాన కార్యదర్శి కళ్యాణ లక్ష్మణ్, ఉపాఅధ్యక్షులు కోత్వాల్ నరసింహులు, గడ్డం తిరుపతి, గడ్డం నరేష్, కోశాధికారి వెలిశాల తిరుపతి, సూత్రం శ్రీనివాస్, ఓరగంటి శ్రీశైలం, వడ్నాల తిరుపతి, గంగిపేల్లి రవి సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమపై ప్రశ్నిస్తే సంకెళ్ళేనా

### - కంచర్ల రవి గౌడ్

**సూర్య సిరిసిల్ల టౌన్**



రేవంత్ రెడ్డి ముఖ్యమం త్రి అయినది కక్ష్య సాధింపు కోసమే అన్నట్టుందని భారత రాష్ట్ర సమితి విభాగం రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ అన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపాలనదే వారి ముఖ్య ఉద్దేశమని,ప్రజల సమస్యలను గాలికి వదిలి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిలిపి చేష్టలు,డైవర్షన్ పాలిట్రిక్స్ పక్కన పెట్టి,పాలన మీద దృష్టి పెడితే బాగుంటుందని, రేవంత్ రెడ్డి లక్ష కోట్ల దోపిడీకి కేటీఆర్ అడ్డుపడుతున్నం దుకే కేటీఆర్ పై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపాలని చూస్తున్నా రని మండిపడ్డారు. డైవర్షన్ పాలిటిక్స్ ను ఆపాలని విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు ఉపయోగపడే పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, ముగ్ధం అనిల్ గౌడ్,కోడం వెంకటేష్, మేడం సాయి, రుద్రవేణి సుదీప్,రంజిత్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రథమ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవం గా నెమలికొండ రమణాచారి పంతులు ఆధ్వర్యంలో నిర్వహించారు. కళ్యాణం అనంతరం కుంకుమ పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామివారి కల్యాణమూర్తుల ఊరేగింపు,మహిళల కోలాటాల మధ్య భక్తుల గోవింద నామాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆచార్యులు నెమలికొండ రమణా చారి పంతులు మాట్లాడుతూ ప్రజలు,భక్తులు,సుఖ సంతోషాలతో ఉండాలం టే నిత్యం దైవ నామస్మరణ చేయాలని,సేవాభావం కలిగి ఉండాలని, శ్రీ లక్ష్మీ



నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖంగా ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అటవీ భూమిని చదును చేసిన ట్రాక్టర్ సీజ్

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం మల్యాల, చందుర్తి సెక్షన్ రేంజ్ పరిది లోని సనుగుల బీట్ పరిధిలో అటవీ భూమిని చదును చేసిన ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు ఎఫ్ఆర్వో కలిలుద్దీన్ తెలిపారు. సనుగుల బీట్ పరిధిలో అటవీ భూమిని సనుగుల గ్రామంకు చెందిన పిట్ల రాజయ్య అనే వ్యక్తి ముచ్చర్ల ఎల్లయ్య ట్రాక్టర్ డ్రైవర్‌తో అటవీ భూమిని చదును చేసున్నట్లు సమాచారముతో అక్కడికి వెళ్ళగా రాజయ్య,ఎల్లయ్యలు పారిపోగా ట్రాక్టర్ను పోలీసుల సహాయంతో పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎఫ్ఎస్ఓ అబ్బల్ హుస్సేన్, అన్వార్ హుస్సేన్, ఎఫ్ బి ఓలు బాలకృష్ణ, సుదర్శన్, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాజన్న సేవలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**సూర్య వేములవాడ**




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ్ రెడ్డి మంగళవారం దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకుని, స్వామి వారి సేవలో తరించారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వారికి ఆలయ పర్యక్షకులు బి తిరుపతి రావు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. వారి వెంట ప్రోటోకాల్ ఏఈఓ అశోక్, ఎన్ రాజేందర్, సింహాచారి ఆలయ సిబ్బంది ఉన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలోని నారాయణ పాఠశాలలో ప్రీ క్రిస్టమస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిల్లలు వివిధ వేషాధా రణలలో సాంస్కృతిక కార్యక్రమాలతో నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం గోపాల్ రెడ్డి, ఏజిఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యం, ప్రిన్సిపల్ జిమోల్, అకాడమిక్ డీన్ మహేష్, ఏవో రాజేశం, వైస్ ప్రిన్సిపల్స్ సుమన, రజితలు పాల్గొని క్రిస్మస్



పండుగ ప్రత్యేకతను పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# క్యాబినెట్ మీటింగ్‌లో అల్లిపూర్ మండలంగా ఏర్పడటానికి కృషి చేస్తా

## - జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**సూర్య, రాయికల్**

రాయికల్ మండలంలోని అల్లీ పూర్ ను నూతన మండల కేంద్రంగా ఏర్పాటుకు తన వంతుగా కృషి చేస్తానని, వచ్చే క్యాబినెట్ సమావేశంలో అల్లి పూర్ ను నూతన మండలంగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు, పరిసర గ్రామాల ప్రజల ఆకాంక్ష మేరకు గత ప్రభుత్వంలో మండల కేంద్రం ఏర్పాటుకు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ప్రతిపాదించగా, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే అల్లిపూర్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు.కాగా అల్లిపూర్, పరిసర గ్రామాల వివిధ కుల సంఘాల నాయకులు,రైతులు,తాజా మాజీ ప్రజా ప్రతినిదులు,ప్రజలు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని కలిసి ముఖ్యమంత్రికి అల్లిపూర్ మండల కేంద్రం విషయంలో విన్నవించినందుకు గాను ధన్యవాదాలు తెలిపారు. ఆల్లిపూర్ మండల కేంద్ర ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లి పూర్ లో గతంలో గురుకుల పాఠశాల ఏర్పాటు చేయటం జరిగిందనీ,రాయికల్ మండలంలో ఆల్లిపూర్ పెద్ద గ్రామం అని,పరిసర గ్రామాల మద్దతు కూడా ఉండడం వల్ల మండల కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని ఆయన అన్నారు.జగిత్యాల నియోజకవర్గ అభి వృద్ధి కోసం అన్ని విధాలుగా,అందరితో కలిసి పనిచేస్తానని,ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా రాష్ట్రంలో ప్రజా పాలన నడుస్తుందన్నారు.21 వేల కోట్ల రుణ మాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేయటం జరిగింది అని,కుల గణనతో బిసి,ఎస్సీ, ఎస్టీ బలహీన వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక,రాజకీయ అభివృద్ధికి ఉపయోగం అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బాలే చంద్రశేఖర్, అత్తినేని గంగారెడ్డి,రాజలింగం యాదవ్,మోర వెంకటేష్, జాన గోపి, మహేష్, రత్నాకర్ రావు,వెంకటేష్, రవీందర్రావు మోకి ద్,వివిధ పార్టీల నాయకులు,గ్రామ యువజన సంఘాల, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలి

## - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**సూర్య జగిత్యాల**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల రాజ్యసభలో అవమానకరంగా అవహేళనగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ, జగిత్యాల జిల్లా డిసీసీ అధ్యక్షులు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పిలుపు మేరకు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్లో రాజ్యాంగ నిర్మాత,భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ ప్రజలు అంబేద్కర్ ను భగవంతుని స్వరూపంగా భావిస్తారు. ఉన్నతస్థాయి పదవిలో ఉండి అంబేద్కర్‌ని అవమానపరిచే విధంగా కించపరిచే విధంగా మాట్లాడడం బాధాకరం అన్నారు. ప్రజాస్వామ్య వాదులు ప్రతి ఒక్కరూ అంబేద్కర్ వ్యతిరేకుల తీరును ఖండించాలన్నారు.వివిధ కులమతాలు సంస్కృతులు భాషలతో ఉన్న భారతదేశాన్ని ఐకమత్యంగా ఉంచిన రాజ్యాంగాన్ని రచించిన మహానుభావుడు అంబేద్కర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అనగారిన వర్గాలకు అభ్యున్నతి కోసం తపించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక విగ్రహాలు కలిగిన మహానుభావుడు అంబేద్కర్ అని,వారి ఆశయాలు సాధనకు,స్ఫూర్తి కోసమే విగ్రహాలు ఏర్పాటు చేసుకున్నాం అన్నారు.ఈ కార్యక్రమంలో దుమాల రాజకుమార్ ,చెరుకు జాన్, శ్రీరామ్ బిక్షపతి, ధమ్మని బాలముకుందం, అడువాల లక్ష్మణ్, పాలెపు రాజేంద్రప్రసాద్, ప్రకాష్, మహేశ్వరరావు, రాజా గౌడ్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, కత్రోజ్ గిరి, రంగుమహేష్, మల్లయ్య, చెనీ సురేందర్, రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి



**సూర్య జగిత్యాల**

పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి , జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2025 క్యాలెండర్లను, డైరీలను, పెన్షనర్స్ పిలుపు పుస్తకాలను హరి అశోక్ కుమార్ సభ్యులందరికీ అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని, మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి రావాల్సిన జి.పి.ఎఫ్, గ్రాట్యుటీ, కమ్యూటేషన్,లీవ్ సాలరీ,తదితర ప్రయోజనాలు వెంటనే విడుదల చేయాలని, వైద్య ఖర్చుల బిల్లులు సత్వరం చెల్లిం చాలని, పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు.ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహాయ అధ్యక్షుడు పి.సి.హన్మంత రెడ్డి, ఉపాధ్యక్షులు వేల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనా రాయణ మహిళా కార్యదర్శి కరుణ,సంయుక్త కార్యదర్శులు దిండిగాల విఠల్,ఉప్పుగళ్ల మురలీ ధర్, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి.రాజేశ్వ ర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం, కార్య దర్శి రాజ్ మోహన్,మెట్‌పల్లి అధ్యక్షుడు వి.ప్రభా కర్ రావు,మల్యాల అధ్యక్షుడు ఎం.డి.యాకూ బ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్, కార్య దర్శి దుబ్బేశం, రాయికల్ అధ్యక్షుడు వేణుగో పాల్ రావు, పాల్గొన్నారు.

# నిఖిల్ భరత్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

## - కేక్ కట్ చేసిన మహర్షి






**సూర్య మెట్‌పల్లి**

పట్టణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్‌లో క్రిస్మస్ పండగా సందర్భంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు యేసు క్రీస్తు జన్మ వృత్తాంతాన్ని నాటిక రూపంలో ప్రదర్శించారు. క్రిస్మస్ పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ వి.బి మహర్షి క్రిస్మస్ సందేశాన్ని అందించి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కో ఫౌండర్ వాణి మహర్షి, అనిత, దైసి, కృపారాణి, రాధా, స్వరూప, కావేరి, శాంతి, స్రవంతి, దివ్య రాణి, రామలక్ష్మి, జీవన, సంధ్య రాణి, సుజాత, సమత, స్వామి, రాజ్ కుమార్, ప్రశాంత్, సంజీవ్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెప్యాల హైస్కూల్ నీ ఆకస్మిక తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల హై స్కూల్‌ని జిల్లా అడిషనల్ కలెక్టర్ గౌతమ్ రెడ్డి (స్థానిక సంస్థల) ఆకస్మిక తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కూరగాయలు, వంటగది వంట సామాగ్రి మెనూ ప్రకారం వండుతున్నారా లేదా అని పరిశీలించారు. ఫుడ్ కమిటీ సక్రమం గా నిర్వహిస్తున్నారా లేదా అని తెలుసుకున్నారు. వంట మనుషులు శుభ్రం గా ఉంటూ నాణ్యమైన భోజనాన్ని పిల్లలకి అందించాలని సూపర్వైజర్స్ వంట సామాగ్రి ఎప్పటికప్పుడు చెక్ చేయాలని ఆదేశించారు.పిల్లలతో ప్రతి రోజు భోజనం ఏ విదంగా ఉంటుంది అని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం గుడ్లు వారానికి మూడుసార్లు పెట్టాలని ఆదేశించారు. మిడ్ డే మిల్ సంబంధించిన రిజిస్టర్లు తనిఖీ చేశారు. నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని పిల్లలకు అందించాలని ఆదేశించారు.పిల్లలకు నాణ్యమైన బోజనాన్ని అందించక పోతే తగిన చర్యలు తీసుకుంటామని ఉపాధ్యాయులను వంట మనుషులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో స్వరూప, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# వాల్మీకి ఆవాసంలో అన్నదానం



**సూర్య జగిత్యాల**

జగిత్యాల బిఆర్ఎస్ నాయకులు దావా సురేష్ జన్మదినం సందర్భం గా మంగళవారం జగిత్యాల పట్టణంలోని వాల్మీకి ఆవాసంలో యువ నాయకులు నీలి ప్రతాప్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా దావా సురేష్ ఎల్లవేళలా ఆయు రారోగ్యాలతో ఉండాలని జగిత్యాల అభివృద్ధిలో నిరంతరం కృషి చేయాలని కోరుతున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గాజుల శ్రీనివాస్, చిగుర్ల భగవాన్ రాజ్, చిందం హరీష్, నవదీప్, సాయి, అక్షయ్, ఆదిత్య, ప్రణయ్, అద్విక్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామంలో దొంగలు పడ్డారు



**సూర్య మేడిపల్లి**

మండలంలోని కల్వ కోట గ్రామంలో సోమవారం రోజు అర్ధరాత్రి దొంగలు తాళం వేసిన ఉన్న ఒక దేవాలయం, నలుగురి ఇండ్లలోని తాళాలు పగుల గొట్టి బీభత్సం సృష్టించారు.ఐతే మూడు ఇండ్లలో ఏమి దొరికాక పొగ గడ్డ మీది రాకేశ్ ఇంటిలో బీరువాలో ఉన్న 3తులాల బంగారు ఆభరణాలు,3తులాల వెండి 35వేల నగతు,స్థానిక దుర్గ మ్మ ఆలయంలోని హుండీలోని నగదును దొంగించినట్లు తెలుస్తుంది. మంగళవారం రోజు స్థానికులు ఇచ్చిన సమాచారంతో డాగ్ స్క్వాడ్‌తో ఫింగర్ ప్రింట్‌లను తనిఖీ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు



**సూర్య జగిత్యాల**

ఏసు క్రీస్తు ప్రపంచ మానవాళి మనుగడ కోసం ఆయన అత్యున్నతమైన సింహసనాన్ని విడిచి ఈ లోకానికి రావడం జరిగిందని,క్రైస్తవులందరికి జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి రఘువరణ్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఏసుక్రీస్తు పుట్టిన దినము సందర్భంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ కార్యాలయంలో డి.ఆర్.డి.ఓ. క్రిస్మస్ కేకును కోసి సంబరాలు జరుపడం జరిగింది. ఉపాది హామీ ఎపిడి మదన్ మోహన్, ఏ.ఓ.బాలయ్య, డి.పి.యం లు మనిక్ రెడ్డి,వెంకటేష్,జిల్లా సెర్ప్ జాక్ యూనియన్ నాయకులు, సిబ్బంది దాస్, శ్రీనివాస్, గంగాధర్, విమోచన, మరియా, రత్నాకర్, రమేష్, హుస్సేన్, రమాదేవి,గంగారాం, సత్యం, సూరయ్య,శ్రీనివాస్, అశోక్, పురుషోత్తం, విజయలక్ష్మి, బాగ్యా, ఇంకా పలువురు సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

# పెద్దపల్లి

బుధవారం 25 డిసెంబర్ 2024




# సేవా కార్యాలతో... క్రీస్తు ప్రేమను చాటుతూ...

**సూర్య-పెద్దపల్లి రూరల్**

క్రిస్మస్ మాసంలో ఓ గ్రామీణ యువకుడు.. ఆయా సేవా కార్యక్రమాలు చేస్తూ క్రీస్తు ప్రేమను మాటలతో కాకుండా సేవలతో చాటి చెబుతున్నాడు. క్రిస్మస్ సందర్భంగా ఆ యువకుని సేవా కార్యక్రమాలపై ప్రత్యేక కథనం...పెద్దపల్లి మండలం పరిధిలోని హనుమంతునిపేట గ్రామానికి చెందిన పల్లె శాంతిరాజ్ డిటిపి ఆపరేటింగ్ చేస్తు స్వయం ఉపాధిని పొందుతూ.. సామాజిక సేవకునిగా కొనసాగుతున్నాడు. ప్రపంచ పండుగైన క్రిస్మస్ మాసంలో ఆర్థికంగా దిగువ మధ్య తరగతి, మధ్య తరగతి రోగుల కోసం సొంతంగా వేల రూపాయలను వెచ్చించి, ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నాడు. డాక్టర్ల ద్వారా పరీక్షలు చేయించి, ఉచితంగా మందులను పంపిణీ చేస్తున్నాడు.రక్త పరీక్షలను నిర్వహించి, రక్త హీనతతో బాధపడుతున్న వ్యక్తులకు డాక్టర్స్ సలహాల మేరకు..ఉచితంగా ఐరన్ సిరప్స్‌ని అందజేస్తున్నాడు. అత్యవసర పరిస్థి



తులలో రక్తం అవసరమైన వారికి కుల మతాలకతీతంగా ఇప్పటి వరకు 22 సార్లు రక్తదానం చేసి, కొందరి ప్రాణాలను కాపాడాడు. చర్చిలలో క్రిస్మస్ కేకును కట్ చేయడానికి బదులుగా మానసిక అనారోగ్య ఆశ్రమంలోకి వెళ్లి, మానసిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తులతో ప్రేమతో పలకరిస్తూ. వారి మధ్యలో క్రిస్మస్ కేకును కట్ చేసి, కేకులను పంపిణీ చేస్తున్నాడు. తను చేస్తున్న సేవలను మెచ్చి, సన్నిహితులు ఇచ్చిన కానుకలను తన స్వలాభం కోసం వాడుకోకుండా.. చలితో బాధపడుతున్న మాన సిక అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులకు దుప్పట్లను కొని, ఉచితంగా పంపిణీ చేస్తున్నాడు.

**- సేవా కార్యాలకు వచ్చిన అవార్డ్స్**

- గతంలో శాంతిరాజ్ చేసిన సేవా కార్యక్రమాలను పరిశీలించిన ఎం వి ఆర్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్స్ వరంగల్ వారు ప్రేమ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 2019లో నేషనల్ లెవెల్ మదర్ తెరిసా ఎక్సలెన్స్ అవార్డును ఇచ్చారు.
- హైదరాబాద్ సికింద్రాబాద్ ట్విన్ సిటీస్ లైన్స్ క్లబ్ వారు 2006లో ప్రశంసా పత్రాన్ని అందజేశారు.
- పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని బ్లడ్ బ్యాంక్ వారు 2023లో ప్రశంసా పత్రాన్ని అందజేశారు.

క్రీస్తు ప్రేమను.. మానవతా దృక్పథంతో.. కులమతాలకు అతీతంగా..తన మాటలతో కాకుండా సేవా కార్యలతో చాటి చేబుతుండడంతో ఈ గ్రామీణ యువకుడు (పల్లె శాంతిరాజు) యువతకు ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడు.









# ప్రజాభిప్రాయ సేకరణ లేకుండా గ్రామ పంచాయతీలను ఎలా విడగొడతారు

## - కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విభజన నిలిపివేయాలి - బీఆర్ఎస్ నాయకుల డిమాండ్

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విభజన ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కమాన్ పూర్ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, ముల్కలపల్లి గ్రామ పంచాయతీల విభజనకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణను అధికారులు నిర్వహించలేదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణ లేకుండానే ఎలా గ్రామ పంచాయతీలను విభజిస్తారు అని ప్రశ్నించారు. కిష్టాంపల్లె, బాపూజీ నగర్, పిల్లిపల్లె గ్రామాలతో కలిపి కిష్టంపల్లె గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయడం సరైంది కాదని దీనిపై పునరాలోచన చేసి గ్రామ పంచాయతీ ఏర్పాటును నిలిపి వేయాలని డిమాండ్



చేశారు. గతంలో కమాన్ పూర్ మండలాన్ని విభజించినప్పుడు చిన్న మండలంగా కమాన్ పూర్ ను మార్చారని గుంతెత్తి మాట్లాడిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు కమాన్ పూర్ గ్రామ పంచాయతీ విభజన పై స్పష్టమైన వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మండల కాంగ్రెస్ నాయకులు రెండు వర్గాలుగా విడిపోయి రెండు నాల్కల ధోరణిని అవలంభిస్తున్నారని ఆరోపించారు. చిన్న గ్రామ పంచాయతీల కన్నా పెద్ద గ్రామ పంచాయతీలకే నిధులు అధికంగా వస్తాయని, అభివృద్ధి కూడ వేగవంతంగా జరుగుతుందాన్నారు. ఇప్పటికైన అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులు మేల్కొని గ్రామ పంచాయతీల విభజన ప్రక్రియను నిలిపివేసేలా కృషి చేయాలని సూచించారు. కమాన్ పూర్ మండలం లో గ్రామ పంచాయతీల విభజన ప్రక్రియ నిలిపివేయకుంటే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ శంకర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బీఆర్ఎస్ నాయకులు నీలం శ్రీనివాస్,తోట రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ పునః ప్రతిష్టాపన మహెూత్సవాన్ని విజయవంతం చేయండి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రం లోని ముత్యాల పోచమ్మ పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని గ్రామ పెద్దలు కోరారు. కమాన్ పూర్ ముత్యాల పోచమ్మ నూతన ఆలయం వద్ద మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల రెండు రోజుల పాటు బుధవారం, గురువారాల్లో పునః ప్రతిష్టాపన మహెూత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బుధవారం పుణ్య వచన కార్యక్రమం, గురువారం ముత్యాల పోచమ్మ విగ్రహ పునః ప్రతిష్టాపన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. సంప్రదాయ పద్ధతిలో పాత ముత్యాల పోచమ్మ ఆలయం నుండి నూతన ఆలయంలోకి విగ్రహాలు నెలకొల్పే పునః ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. ఈ ముత్యాల పోచమ్మ పున ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమానికి గ్రామంలోని భక్త జనులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రామ పెద్దలు గడప కృష్ణమూర్తి, భూంపెల్లి రాజయ్య, అనవేన లక్ష్మీరాజం, కుక్క చంద్రమౌళి, మల్యాల తిరుపతి, దాసరి గట్టయ్య, మచ్చగిరి రాము, జంగపెల్లి అజయ్, నగునూరి నర్సయ్య గౌడ్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, వడ్లకొండ తిరుపతి గౌడ్, బోనాల సత్యం, భూంపెల్లి మొండయ్య, జంగపెల్లి శ్రీనివాస్, చాట్ల గట్టయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆంజనేయ స్వామి వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలోని శ్రీ గురుడా ఆంజనేయ స్వామి దేవాలయ మొదటి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ వార్షికోత్సవ సందర్భంగా వేద పండితులు నిట్టూరి అంబరీష్ శర్మ, వాసాలమర్రి సత్యనారాయణ శర్మ, నిట్టూరి త్రిలోక్ శర్మ లు ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ విగ్రహానికి పంచామృత అభిషేకాలు, కలశ పూజలు హెూమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ అర్చకులు వాసాలమర్రి సత్యనారాయణ శర్మ, ప్రధాన అర్చకులు నీట్టూరి అంబరీ శర్మ, త్రీలోక్ శర్మ, ఆలయ కమిటీ చైర్మన్ ఈర్ల ఓదెలు, మాజీ సర్పంచి ఈద సత్యనారాయణరెడ్డి, కాల్వ వేమారెడ్డి, భక్తులు, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ రహిత సమాజమే లక్ష్యం

## - చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



క్షయ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని దేశంలో 324 జిల్లాల్లో నిర్వహిస్తుందని అందులో పెద్దపెల్లి జిల్లా ఉందని దానిని పెద్దపల్లి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా టిబి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నిట్టూరు గ్రామంలో ప్రభుత్వం నిక్షయ్ శిబిర్ 100 రోజుల పథకంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీమతి అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె వి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ శిబిరాన్ని నిర్వహించారు.దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులలో 149మందికి స్క్రీనింగ్ పరీక్షలు, 27 మంది కఫం పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో డి పి ఎం కె ప్రభాకర్, ఎం ఎల్ హెచ్ పి సుస్మిత, సీనియర్ ల్యాబ్ టెక్నీషియన్ పురుషోత్తం అబిషేక్, పంచాయతీ కార్యదర్శి శరత్ బాబు, నోడల్ లక్ష్మి,ఏఎన్ఎం తిరుమల, ఆశాలు రాజ్యలక్ష్మి, సునీత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు రచయితల మహాసభలకు ఆహ్వానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



విజయవాడలో ఈ నెల 28, 29 తేదీలలో నిర్వహించే ప్రపంచ రచయితల మహాసభకు సెంటినరీ కాలనీ మంథని జే.ఎన్.టీ.యూ కళాశాల సెక్యూరిటీ గార్డ్ కవి, రచయిత బియ్యన తిరుపతి ముదిరాజ్‌కు ఆహ్వానం అందింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రసరాజు తణుకు) కొడాలి గోపాలరావు, డాక్టర్ యం. వీ.జె.భువనేశ్వర్ (అనకాపల్లి), ఆత్మీయ అతిథులుగా చాన్న వెంకట్రా రామయ్య(కావలి), శశిరేఖ ధర్మదేవ ప్రసాద్ (విజయవాడ)హాజరై రచయితలకు సన్మానం చేయనున్నారని తెలిపారు. ఈ సభ వేదిక అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం కె.బి.యన్.కళాశాల ఆవరణలో, కొత్తపేట, విజయవాడలో జరుగుతుంది.

# మొక్కులు తీర్చుకున్న భక్తురాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన దొమ్మటి మౌనిక ప్రభుత్వ ఉద్యోగం వస్తే మొద టి జీవితం వేములవాడ దేవాలయం అభివృద్ధికి, మొట్లపల్లి గ్రామంలోని సీతారామ లక్ష్మీ గణపతి సుబ్రహ్మణ్య స్వామి శివాలయం అభివృద్ధికి కానుకగా ఇస్తానని మౌనిక మొక్కుకుంది. పెద్దపల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వ ఉద్యోగం రావడంతో రూ 25,000 వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయమునకు, మొట్టపల్లి గ్రామంలోని రామాలయానికి 25,000 భర్త తిరుపతితో కలిసి మౌనిక ఆలయ కమిటీ చైర్మన్ దొమ్మటి రవికి మంగళవారం అందించారు.

## ఉత్సాహంగా... ఉల్లాసంగా...

# అల్ఫోర్స్ శాంతాక్లాస్ వేడుకలు... క్రిస్మస్ సంబరాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



పండుగల ద్వారా సంతోషం వెలువిరుస్తుందని మరియు సోదర భావాన్ని పెంపొందించడం జరుగుతుందని, ఏసుక్రీస్తు శాంతికి చిహ్నమని, సుఖసంతోషాలకు నిలయమని, వారు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించి సమాజంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా ముందుకు సాగి ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి స్థానిక వావిలాలపల్లిలోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావర్ణం వెల్లివిరిసే విధంగా ఘనంగా ఏర్పాటు చేసినటువంటి క్రిస్మన్ సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరై కేక్ను కట్చేసి అట్టహాసంగా ప్రారంభించి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రిస్మస్ దేశవిదేశాల్లో నూతన సంవత్సర ఆవిర్భావానికి సూచికగా ముందస్తుగా ఆకాశమే హద్దుగా విద్యుత్కాంతుల నడుమ, కేరింతల మధ్య బంధుజన ప్రీతితో అట్టహాసంగా నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ ఏసుక్రీస్తు జననం సూచిస్తుందని, ప్రేమ-అప్యాయతలకు ప్రతీక అని తెలుపుతూ ఈ పండుగ శాంతి ప్రపంచానికి నాంది పలుకుతుందని చెప్పారు. ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం చాలా గొప్పదని, ప్రతి ఒక్కరు విధిగా తెలుసుకొని జీవితంలో ఎదురవుతున్న సమస్యలను అధిగమించి సంతోషంగా జీవనాన్ని కొనసాగించాలని తెలియజేశారు. ఏసుక్రీస్తు శాంతి స్థాపనకై ఎనలేని కృషి చేశారని, ఇతరుల్లో మానవతావాదం పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వారిని తోటివారికి సహాయం చేసే విధంగా తయారు చేశారని, ప్రపంచంలోని అన్ని దేశాలలో క్రిస్మస్ను వైభవంగా నిర్వహిస్తారని చెప్పారు. క్రైస్తవులు క్రమం తప్పకుండా వారు ప్రవేశపెట్టినటువంటి బోధనలను పాటించడం చాలా శుభపరిణామమని తెలియజేస్తూ వారానికి ఒకసారి వారు చేపట్టేటువంటి సామూహిక ప్రార్థనను లోక సంరక్షణకు చాలా ఉపయోగ పడే విధంగా ఉంటుందని కొనియాడారు.

అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అన్ని మతాలకు సమతూల్యంగా ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో క్రిస్మస్ వేడుకలను సంబరంగా నిర్వహించుకోవడం సువర్ణావకాశంగా పరిగణిస్తు న్నామని తెలిపారు. వేడుకలలో భాగంగా విద్యార్థు లు తెలిపినటువంటి ఏసుక్రీస్తు జన్మవృత్తాంతం, వారు ఆలపించిన గేయాలు ఆలోచిపంపజేశాయి. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, విద్యార్థులు విశేష సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని రెట్టింపు చేశారు.

# రైతులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

- యాసంగి పంటకు చివరి మడి వరకు సాగునీరు అందిస్తాం
- నారాయణపూర్ రిజర్వాయర్ నింపి యాసంగి పంటకు సాగునీరు అందజేస్తాం
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

సూర్య గంగాధర



యాసంగి పంటకు సాగు నీరు అందించి రైతులను కంటికి రెప్పల కాపాడుకుంటామని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు నియోజకవర్గానికి వరప్రదాయనిగా గంగాధర మండలం నారాయణపూర్ రిజర్వాయర్ను సందర్శించి మాట్లాడారు. నారాయణపూర్ రిజర్వాయర్ జలకళను సంతరించుకుంటూనే పంటలకు సాగునీరు అందుతుందన్నారు. చొప్పదండి నియోజకవర్గం లోని చివరి మడి వరకు సాగునీరు అందజేయడానికి కృషి చేస్తున్నామన్నారు ప్రతి ఎకరాకు సాగునీరు అందించి రైతు కళ్లలో ఆనందం చూడడమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. రైతులు ఎవ్వరూ ఆందోళన చెందవద్దని నారాయణపూర్ రిజర్వాయర్ను పూర్తిస్థాయిలో నింపి ఏసంగి పంటలకు సాగునీరు అందజేస్తామన్నారు. రైతులు ప్రతిపక్షాల మాటలను విని ఆందోళన చెందవద్దని అన్నారు. ప్రతి రైతును కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిరుమలరావు, గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్ గుప్తా, ఎమ్మార్వో అనుపమ రావు, ఎంపీడీవో రామ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, పద్నాల రాజన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందు, బొడ్డు మహేష్, కరుణాకర్, మధు, పడితపల్లి కిషన్, ముద్దం నగేష్, వేముల అంజి, ప్రవీణ్ పాల్గొన్నారు.

## విద్యావేత్త వి. నరేందర్ రెడ్డికి బీసీ జేఏసీ సంఘాల సంపూర్ణ మద్దతు

సూర్య కరీంనగర్ ప్రతినిధి



రాబోయే పట్టభద్రులు ఎన్నికలలో కరీంనగర్-ఆదిలాబాద్-నిజామాబాద్-మెదక్ నియోజకవర్గ పట్టబద్రుల అభ్యర్థి వి. నరేందర్ రెడ్డికి బిసి జేఏసీ పక్షాన సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. మంగళవారం స్థానిక ప్రెస్ భవన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ సంఘాల జేఏసీ నాయకులు కేశిపెద్ది శ్రీధర్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర విద్యా సంస్థలకు దీటుగా కరీంనగర్లో విద్యాసంస్థలు ప్రారంభించి మధ్యతరగతి విద్యార్థులకు విద్యను అందించుతున్నారు. గత 30 సంవత్సరాల నుండి కరీంనగర్ లో అందరికి అందుబాటులో ఉండి అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ ఉన్న వ్యక్తి నరేందర్ రెడ్డి అలాంటి విద్యావేత్తకు మద్దతు ఇవ్వాలని బీసీ జేఏసీ సంఘాలు నిర్ణయించింది కులాలకు మతాలకు అతీతంగా అన్ని వర్గాలకు చేయూతనిస్తున్న డాక్టర్ వి నరేందర్ రెడ్డిని శాసనమండలికి పంపించాలని నిర్ణయించడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ నాయకులు రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్, సిరిశెట్టి రాజేష్ గౌడ్, దేవరకొండ సంతోషి లక్ష్మి, గడమల్ల శ్రీనివాస్, తిప్పర్తి స్వరాజ్ తోపాటు బీసీ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## హుజురాబాద్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ పట్టణంలోని సాయి రూప గార్డెన్లో మంగళవారం ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ క్రీస్తు బోధనలను అందరూ పాటించాలని అన్నారు. అన్ని మతాలను సమానమైన దృష్టితో గత సీఎం చూసే వారని, అదే విధంగా కొత్త ప్రభుత్వం కూడా ఆ పద్ధతిని అనుసరించడం సంతోషకరమని అన్నారు. కాగా వారికి కానుకలు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. తహశీల్దార్ కే. కనకయ్య మాట్లాడుతూ మంచిని బోధించే ఏసుక్రీస్తు బోధనలను అందరూ పాటించాలని, ప్రభుత్వం అన్ని మతాలను సమానంగా చూస్తుందని అన్నారు. క్రిస్మస్ పండుగ మీ జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు ఏసుక్రీస్తు బోధనలను ఆయన చూపిన మార్గాన్ని వివరించారు. ఆయన ప్రజలకు ఇచ్చిన శాంతి సందేశాన్ని పలువురు పాస్టర్లు వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. శాంతి సందేశాన్ని సబికులకు వివరించారు. అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో క్రైస్తవులకు విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ నవీన్, ఆర్ఐ రంజిత్ కుమార్, శేఖర్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు అంజలి

సూర్య, హుజురాబాద్



జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు హుజురాబాద్ పట్టణ శివారులోని కేసి క్యాంపులో గల ఎంజెపి విద్యార్థిని జి. అంజలి ఎంపికైంది. గత నెల 10వ తేదీ నుండి 12వ తేదీ వరకు రంగారెడ్డి జిల్లాలో అండర్-17 విభాగంలో ఎస్జిఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో అంజలి అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈనెల 28 నుంచి 30వ తేదీ వరకు జరగనున్న 68వ జాతీయ స్థాయి ఎస్జిఎఫ్ఐ రగ్బీ పోటీలు బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో జరగనున్నాయి. ఈ పోటీలలో అంజలి పాల్గొననుంది. అంజలి జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్. రాగమణి, వ్యాయామ ఉపాధ్యాయురాలు చిరుత, కవితలు హర్షం వ్యక్తం చేశారు.

## పశువుల పాక నిర్మాణాని కై శంకుస్థాపన

సూర్య, వీణవంక



వీణవంక మండల కేంద్రంలో మహిళా భరోసా ప్రోగ్రాంలో భాగంగా ఉపాధి హామీ పథకంలో నుండి సన్న, చిన్న కారు రైతులకు పశువుల పాక నిర్మాణానికి కొలతలు వేసి శంకుస్థాపన చేయడం జరిగింది. గ్రామీణ ప్రాంతాలలో పశువుల అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రోగ్రాం యొక్క ముఖ్య ఉద్దేశంగా తీసుకొని పల్లెల్లో పశువుల సంఖ్యను పెంచడం కోసం ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. సన్న, చిన్న కారు రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పశువుల పెంపకంలో అభివృద్ధి చెందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఏ - ఇంజనీర్(ఈసీ) బొట్ల రాజ్ కుమార్, వీణవంక ఫీల్డ్ అసిస్టెంట్ కోంఢ్ర శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్గా శంకర్

సూర్య, హుజురాబాద్





హుజురాబాద్ పట్టణంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్గా కొలిపాక శంకర్ను నియమిస్తూ దేవాదాయ శాఖ అధికారులు ఈనెల 23న ఉత్తర్వులు జారీ చేశారు. వైస్ చైర్మన్గా బొల్లు పున్నం చందర్, డైరెక్టర్లుగా ప్రతాప నాగరాజు, భూసారపు శంకర్, మాచర్ల నరేష్, ఎర్ర మధు లత, గాలిబ్ రాజేందర్లను నియమిస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. తమను నూతన ధర్మకర్తల మండలి కమిటీగా ఎంపిక చేసినందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, నియోజకవర్గ బాధ్యులు వొడితల ప్రణవ్ బాబులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తు తెలియని దుండగులు వ్యక్తి పై దాడి

సూర్య, వీణవంక



గుర్తు తెలియని దుండగులు ఒక వ్యక్తిపై దాడి చేసిన సంఘటన వీణవంక మండలంలో చోటుచేస్తుంది. స్థానికుల కథనం ప్రకారం వీణవంక మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన వెంకట రాజిరెడ్డి తన మొక్కజొన్న చేనుకు నీళ్ళు కడుతుండగా ముసుగు ధరించిన వ్యక్తులు దాడి చేశారని, ఈ ఘటనలో రాజిరెడ్డి చేతి వేళ్ళు తెగిపోగా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అనంతరం చికిత్స నిమిత్తం వరంగల్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కాగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## గామ ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆర్థిక భరోసా

సూర్య, చొప్పదండి



గామా ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ చొప్పదండి నియోజకవర్గం కరీంనగర్ జిల్లా ఫౌండేషన్ సీఈఓ దుర్గ ప్రసాద్ ఆదేశాల మేరకు గ్రామ ఫౌండేషన్లో రిజిస్ట్రేషన్ చేసుకున్న కుటుంబాలకు మంగళవారం ఆర్థిక భరోసా అందించారు. ఇందులో భాగంగా చొప్పదండిలో ప్రాజెక్ట్ డైరెక్టర్ జోగు పాల్, మాజీ ఎంపీపీ వల్లాల క్రిష్ణహరి ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంసీఓ అనుమల్ల రాజశేఖర్, దూసకైలాసపతి, ఎలిగేటి వెంకటేశం, సిరిపురం ఆంజనేయులు, వల్లాల సాయి కృష్ణ, ఇప్పనపల్లి రాజేశం, అనుమల్ల రమణ, సిరిపురం లింగమూర్తి, వల్లాల వినయ్ కుమార్ లబ్ధిదారులు పాల్గొన్నారు.





# కాకతీయ పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్ డే సెలబ్రేషన్స్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణంలోని 11వ డివిజన్ కట్టారాం పూర్ లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో మంగా గ్రాండ్ పేరెంట్స్ డే సెలబ్రేషన్స్ చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమమును పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల అర్చన క్రాంతి కుమార్ మరియు పాఠశాలకు విచ్చేసిన గ్రాండ్ పేరెంట్స్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో మొదటగా విద్యార్థుల యొక్క గ్రాండ్ పేరెంట్స్ కి చిన్నారులచే పాదపూజ నిర్వహించి, ఆ తర్వాత గ్రాండ్ పేరెంట్స్ అందరికీ వన్ మినిట్ గేమ్స్, మ్యూజికల్ చైర్ ఇలా కొన్ని ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఇలాంటి ఆటల పోటీలలో గ్రాండ్ పేరెంట్స్ అందరు చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది. ఈ ఆటల పోటీలలో గెలిచిన అందరికీ మరియు పాల్గొన్న అందరికీ పాఠశాల కరస్పాండెంట్ దంపతులు బహుమతి ప్రధానం చేయడం జరిగింది. చివరగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ గ్రాండ్ పేరెంట్ డే సెలబ్రేషన్స్ నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇప్పుడున్న ఈ కాలం పిల్లలకు గ్రాండ్ పేరెంట్స్, పిల్లలకు మధ్య ఉన్న అనుబం ధం, ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్ లో తల్లిదండ్రుల వద్ద కంటే వారి గ్రాండ్ పేరెంట్స్ వద్దనే పిల్లలు ఎంతో విలువైన సమయాన్ని గడుపుతుంటారు. ఏది తప్పు, ఏది ఒప్పు, ఏ పని చేయకూడదు, ఎవరిని ఎలా గౌరవించాలనేది గ్రాండ్ పేరెంట్స్ వద్దనే నేర్చుకుంటారు. కాబట్టి వారిని కూడా పాఠశాలలో ఒకరోజు సన్మానించుకోవాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమమును నిర్వహించుకుంటున్నామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమములో పాఠశాల కరస్పాండెంట్ దంపతులు గున్నాల అర్చన క్రాంతి కుమార్, గ్రాండ్ పేరెంట్స్, తల్లిదండ్రులు, విద్యార్థులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 పోస్టర్ ఆవిష్కరించిన

# కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



పటేల్ యూత్ ఫోర్స్ , మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 పోస్టర్లను కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సోమవారం నగరంలోని మహాశక్తి టెంపుల్ లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్రీడలు శారీరక శక్తిని పెంపొందించడంతోపాటు మానసిక ధృఢత్వాన్ని పెంచుతాయని ఆయన పేర్కొన్నారు. క్రికెట్ వంటి క్రీడలు మానవ సంబంధాలను మరింత బలపరుస్తాయన్నారు. క్రీడల ద్వారా సోదరభావం, సహకారం, సమష్టి అభివృద్ధి స్ఫూర్తిని ప్రోత్సహించవచ్చున్నారు. మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం పటేల్ యూత్ ఫోర్స్ చేపట్టిన ఈ క్రికెట్ లీగ్ యువతకు ఒక మంచి వేదికగా నిలుస్తుందన్నారు. ఈ పోటీల ద్వారా యువతకు నాయకత్వ నైపుణ్యాలు, సమన్వయ సామర్థ్యాలు మెరుగుపడతాయి న్నారు. కుల అభివృద్ధి లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని, యువతను ఆ దిశగా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. క్రీడల ద్వారా సమాజంలో ఏకతా భావాన్ని పెంపొందించ గలుగుతాం. ఈ లీగ్ మరింత పెద్ద స్థాయిలో నిర్వహించాలని, తద్వారా యువత క్రీడల పట్ల ఆసక్తి పెరగాలని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. క్రికెట్ లీగ్ విజయం సాధించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న యూత్ ఫోర్స్, మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం సభ్యులను అభినందించారు. క్రీడలతో పాటు సామాజిక బాధ్యత తో ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫోర్స్ గౌరవ అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, సూదుల వెంకట రమణ పటేల్, జర్నలిస్ట్ ఫోరం సహాయ కార్య దర్శి రాచమల్ల సుగుణాకర్ పటేల్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్ పటేల్, ఆనంద్ పటేల్ తదితరులు పాల్గొన్నారు. పటేల్ యూత్ ఫోర్స్ కోర్ టీం సభ్యులు గాజుల శ్రీనివాస్ పటేల్, కట్ల మహేందర్ పటేల్, కొమిరిశెట్టి వెంకటేష్ పటేల్, తిరుమల శంకర్ పటేల్, చంద్రశేఖర్ పటేల్ పాల్గొన్నారు.



## భగవతిలో చిన్నారుల శీతాకాలం సందడి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భగవతి పాఠశాలలో ప్రీ ప్రైమరీ కిడ్స్ యొక్క శీతాకాలపు సందడి చూపరులను ఆకట్టుకునేలా కార్యక్రమాన్ని రూపొందించారు. చిన్నారులు తమ తరగతి గదిని పూర్తిగా మంచు కురిసే విధంగా , క్రిస్మస్ అలంకరణతో , శాంటాక్లాజ్ వేషధారణతో చిన్నారులు సందడి చేశారు. వారి కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ బి. రమణ రావు సందర్శించి చిన్నారులను ప్రశ్నలు అడగగా వారి ముద్దు , ముద్దు చిన్నారి పలుకులతో సమాధానంగా చలికాలం యొక్క విశిష్టతను , తీసుకునే జాగ్రత్తలను , వారు ధరించిన వెచ్చని దుస్తులను గురించి చాలా చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో నిర్వహించగా ఉపాధ్యాయులను, చిన్నారులను అభినందించారు. దీని వల్ల చిన్నారులకు అన్ని కాలాల యొక్క విశిష్టతను తెలుసుకునే అవకాశం కలుగుతుందని తెలియచేశారు.




### అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా

## అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



నిండు పార్లమెంటు సాక్షిగా భారతరత్న, రాజ్యాంగ రూపకర్త డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించేలా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కరీంనగర్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఇందిరా చౌక్ వరకు అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ (ర్యాలీ) నిర్వహించడం జరిగింది. మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ , చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ , కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమళ్ల శ్రీనివాస్, హుజురాబాద్ ఇంచార్జి వొడితెల ప్రణవ్ బాబు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ర్యాలీగా బయలుదేరి అమిత్ షా తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేసి, వెంటనే కేంద్ర హెూమ్ మంత్రి పదవికి రాజీనామా చేసి, దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేయడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది.




# అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణం క్రిస్మస్ సంబరాలతో కళకళలాడింది. వివిధ కార్యకలాపాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కూడిన ఈ వేడుకలు పండుగ యొక్క నిజమైన సారాన్ని ప్రతిబింబించాయి, ప్రేమ, ఐక్యతతో కూడిన సందేశాన్ని అందించాయి. ఎరుపు, తెలుపు రంగుల డ్రస్ కోడ్‌తో విద్యార్థులు, బోధకులు పాల్గొనగా, పాఠశాల మొత్తం ఉల్లాసకరమైన వాతావరణాన్ని సృష్టించింది. వేడుకలు క్రిస్మస్ టేబ్లూ (నేటివిటీ స్టోరి ప్రదర్శన) తో ప్రారంభమయ్యాయి, ఇది నాటకీయత మరియు భావోద్వేగాలతో ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేసింది. పాఠశాల క్వాయర్ సమూహం ఆధ్వర్యంలో carols ఆలపించబడగా, ఆ స్వరాల శ్రావ్యత పండుగ జోష్‌ను మరింత పెంచింది. ప్రధానోపాధ్యాయురాలు మధురి స్వేతా క్వాయర్ బృందాన్ని వారి హృదయాన్ని తాకే సంగీతం కోసం ప్రశంసించడమే కాకుండా, కళా విభాగాన్ని అద్భుతమైన డిస్ప్లేలు, వెనుకపోటు డెకరేషన్ల కోసం అభినందించారు. మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సొగని ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు సమగ్ర సాంస్కృతిక అవగాహనను, విభిన్న పండుగల ప్రాధాన్యతను పిల్లలలో పెంచుతాయి. ఇవి ఐక్యత, ప్రేమ, పరస్పర గౌరవం విలువలను నేర్పుతాయి, విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దుతాయి అని అన్నారు. విద్యార్థులు బహుమతులు మార్చుకోవడం, పండుగ విందులను ఆస్వాదించడం ద్వారా వేడుకలు ముగిశాయి. అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ క్రిస్మస్ వేడుకలు పండుగ యొక్క ప్రేమ, భాగస్వామ్యం, ఐక్యత సారాన్ని గుర్తు చేస్తూ అందరినీ ఆనందభరితులను చేసాయి.

## అనారోగ్యంతో ఏ ఆర్ హెడ్ కానిస్టేబుల్ మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ కమీషనరేట్ లోని రామడుగు పోలీసుస్టేషన్ నందు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.ఆర్. హెడ్ కానిస్టేబుల్ జి. రాజిరెడ్డి అనారోగ్య కారణంగా మంగళవారం మృతి చెందారు. 1995 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా భర్తీ అయ్యారు. మృతుడికి భార్య ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. రామడుగు ఎస్సై శేఖర్, కమీషనరేట్ వెల్ఫేర్ తరుపున ఆర్ ఎస్సై శ్రీకాంత్ అంత్యక్రియల్లో పాల్గొని మృతదేహనికి నివాళులార్పించారు.

## ప్రయాణ సమస్యపై బండి సంజయ్‌ని కలిసిన అయ్యప్ప స్వాములు

**సూర్య జమ్మికుంట**



తమ శబరి యాత్ర సందర్భంగా రైలు రద్దుతో ఉత్పన్నమైన సమస్యను పరిష్కరించాలని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను జమ్మికుంట కు చెందిన గురు స్వామి గడప నాగరాజు బిజెపి పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ తో కలిసి విజ్ఞప్తి చేశారు ఈ ప్రాంతానికి చెందిన సుమారు 300 మంది అయ్యప్ప స్వాములు జనవరి 5, 9 తేదీలలో శబరిమలై వెళ్లడం కొరకు మూడు నెలల క్రితం కోర్బా ఎక్స్ ప్రెస్ రైలు టికెట్లు బుక్ చేసుకోవడం జరిగింది. అనివార్య కారణాలవల్ల ట్రైన్ ను రైల్వే శాఖ రద్దు చేయడంతో అయ్యప్ప స్వాములు తీవ్ర ఆందోళనతో బండి సంజయ్ ని కలిసి పరిస్థితి వివరించారు వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి సంబంధిత రైల్వే అధికారులతో మాట్లాడి స్వాములకు ఇబ్బంది కలగకుండా చూడాలని తన కార్యదర్శి ఐఏఎస్ అధికారి వంశీని ఆదేశిం చారు అయ్యప్ప స్వాముల బృందంలో సుధాకర్ గురుస్వామి, మణికంఠ స్వామి, రాజశేఖర్ స్వామి, గోపి స్వామి, నిఖిల్ స్వామి, మల్లేష్ స్వామి తదితరులున్నారు.

# మానకొండూరు పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసిన సీపీ

**- నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని - రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా పెట్టాలి**

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**సూర్య - మానకొండూర్ :**
కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని మానకొండూరు పోలీస్ స్టేషన్ ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ,ట్రైనీ ఐ.పి.ఎస్. యాదవ్ వసుంధర ఫౌరెబి తో కలసి వార్షిక తనిఖీల్లో భాగంగా తనిఖీ చేసారు.పోలీసు స్టేషన్ ఆవరణలో పలు కేసుల్లో పట్టుబడి స్వాదీనంలో ఉన్న వాహనాల వివరాలు అడిగారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడారు. వారికి కేటాయించబడిన విధులు అడిగి తెలుసుకున్నారు.సరైన పద్ధతిలో రికార్డుల నిర్వహణ, నమోదైన కేసుల వివరాలు సిసిటిఎన్ఎస్ లో పొందుపరచాలన్నారు. పెండింగ్ కేసులపై సమీక్ష చేసి వాటికి గల కారణాలు




తెలుసుకున్నారు. త్వరితగతిన వాటిని పూర్తి చేయాలనీ సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకున్నారు. విసిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. గ్రామాల వారీగా పోలీసు స్టేషన్ పరిధిలోని అన్నీ గ్రామాలకు పోలీసు అధికారులను కేటాయించాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలు చేసారు. పోలీసు స్టేషన్ లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డ్ నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షను, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు మొదలుగు విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలన్నారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెల వారికి సంబందించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మానకొండూరు పోలీస్ స్టేషన్ ఇన్స్ స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లిపూర్ మండలంగా ఏర్పాటుకు సీఎం దృష్టికి తీసుకెళ్తా

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**

**సూర్య,రాయికల్**
రాయికల్అ మండలంలోని అల్లీ పూర్ గ్రామాన్ని మండలంగా ఏర్పాటుకు సీఎం దృష్టికి తీసుకెళ్తానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి అన్నారు.అల్లిపూర్ గ్రామస్తులు తమ గ్రామాన్ని మండలంలో ఏర్పాటు చేయాలని కోరుతూ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,( ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ అల్లిపూర్ మండలం కావాలని గతంలో రోడ్డు పై బైఠాయించి ధర్నా చేసిన అల్లిపూర్ మండలంగా గత ప్రభుత్వం ప్రకటించ లేదు అని,జగిత్యాల జిల్లా రాయికల్ మండలం లోని అతిపెద్ద రెవెన్యూ గ్రామం అల్లీపూర్ అని, అల్లిపూర్ రెవెన్యూ గ్రామ పరిధి అల్లీపూర్ తో పాటుగా కిష్టంపేట్, సింగారావుపేట్,శ్రీరామ్ నగర్ కుర్మపల్లి,అయోధ్య అన్ని గ్రామాలకు విస్తరింపబడి ఉందన్నారు. జనాభా ప్రాతిపదికన కూడా మొత్తం మండలం లోనే అతిపెద్ద గ్రామం అని,అన్ని రకాల వసతులు ఉన్నాయని,ప్రతి మండలానికి 5



ఎంపిటిసిలు ఉండాలని ప్రభుత్వం భావిస్తున్నదని, కానీ అల్లీపూర్ కు 8 ఎంపీటీసీలు కలిసి వస్తునా న్నయన్నారు.నూతన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక ప్రజా ప్రభుత్వంగా ప్రజా అభిప్రాయానికి అనుగుణంగా పాలన కొనసాగాలని భావనతోని స్థానిక సంస్థలలో బలహీన వర్గాలకు రిజర్వేషన్ సౌకర్యాలను పెంపొందించాలని పాటుపడుతు న్నారని ఆయన అన్నారు.గత ప్రభుత్వ హయాంలో బలహీన వర్గాల రిజర్వేషన్ ఉమ్మడి రాష్ట్రం లోపల 33% కలిగి ఉండేదని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంలో 33% శాతాన్ని 22% శాతానికి కుదించారు అని,నూతన ప్రజా ప్రభుత్వం దీనిపై దృష్టి కేంద్రీకరించి బీసీలకు గతంలో స్థానిక సంస్థలలో ఏ రిజర్వేషన్ కల్పించారో ఆ రిజర్వేషన్ సౌకర్యం మళ్లీ పెంపొందించే విధంగా చర్యలు చేపట్టాలన్న భావనతో ప్రభుత్వం కులగనన చేపడుతుందన్నారు.స్థానిక సంస్థలలో రిజర్వేషన్ సౌకర్యం పెంపొందించాలన్న భావనతో కులగణన చేపడుతున్నా రని అన్నారు.అల్లిపూర్ మండలం చేయడానికి ఇక్కడ ఉన్నటువంటి అన్ని వసతుల దృశ్య అన్ని మౌలిక సదుపాయాలు కలిగి ఉండడంతోని అల్లిపూర్ విస్తరించే అవకాశం ఉన్నదన్నారు. గత ప్రభుత్వానికి అల్లీపూర్ మండలంగా ఏర్పాటు చేయాలని లేక రాశాను అని, నూతన ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి లేఖ రాస్తాను,నాకున్న చొరవతో అల్లిపూర్ మండలంగా ఏర్పాటు కావడానికి చొరవ చూపిస్తాను అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అల్లిపూర్ పరిసర గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులతో పాటు,వివిధ పార్టీల నాయకులు,యువజన,కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి రైతు మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన కొయ్యడ మొగిళి (63) అనే రైతు మంగళవారం ఉదయం తన వ్యవసాయ బావి వద్ద గల మోటార్ ను పైకి లాగేందుకు అదే గ్రామానికి చెందిన నారాయణ పురం సతీష్ వెళ్ళగా ప్రమాదవశాత్తూ కాలు జారీ బావిలో పడి తలకు త్రీవ గాయమై నీట మునిగి మృతి చెందాడు. మృతుని భార్య కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## అంగన్ వాడి ఆయాలకు... టీచర్ గా ఉద్యోగోన్నతి

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేత..**

**సూర్య గంభీరావుపేట**



ఐసీడీఎస్ లో అంగన్ వాడి టీచర్లు ఆయాలది క్షేత్రస్థాయిలో కీలక పాత్ర ఉంటుంది. అంగ న్వాడి కేంద్రాన్ని నిర్వహించుకుని గర్భిణీలు బాలింతలు చిన్నార ులకు పౌష్టికాహారంతో పాటు పలు రకాల సేవలందిస్తుంటారు. అర్హులైన ఆయాలకు ప్రమోషన్లలో జాప్యం జరిగింది. దీనిపై “అంగన్ వాడి ఖాళీలా భర్తీ ఎప్పుడో..? అంగన్ వాడి కేంద్రాలకు ఇంచార్జి టీచర్లే దిక్కు.. అర్హులైన ఆయాలకు ప్రమోషన్లలోజాప్యం ఎందుకు..? సేవలు సక్రమంగా పొందలేకపోతున్న గర్భిణీలు బాలింతలు “అనే శీర్షికన ఈనెల 18న “సూర్య “లో ప్రచురితమైన కథనానికి జిల్లా అధికారులు స్పందించారు.




**సూర్య ఎఫెక్ట్**

గంభీరావుపేట మండల కేంద్రంలో అంగన్ వాడి ఆయాలుగా పనిచేస్తున్న ముగ్గురు చిట్టంపల్లి శ్రావణి03 నరాని సౌజన్య02 తుమ్మల రేఖ 10 టీచర్లుగా ఉద్యోగోన్నతిని కల్పిస్తూ మంగళ వారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఉత్తర్వులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టు నందు ఇంటర్మీడియట్ అర్హత కలిగి ఆయాగ ఐదు సంవత్సం ములు పూర్తిచేసి ప్రస్తుతము పనిచేస్తున్న కేంద్రంలో గాని గ్రామంలో గాని అంగన్వాడి టీచర్ కాళి ఏర్పడిన స్థానంలో టీచరుగా ఎంపిక చేయడం జరిగిందని టీచరుగా ప్రమోషన్ పొందిన వారు విధి నిర్వహణలో మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. ప్రమోషన్ పొందిన ఆయాలు జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖల వారికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# బుర్ర శివ లీలా మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు.

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకం**

**సూర్య చిగురుమామిడి**
మండలం లోని ఇందుర్తి గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ బుర్ర శివ లీల ఇటీవల మృతి చెందాగా మంగళవారం రోజున బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందుర్తి గ్రామంలో శివలీల చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు శివ లీల మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని మండలంలో గత 20 సంవత్సరాలుగా మహిళ లీడర్ గా ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు, శివ లీల కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని చెప్పారు,అంతకుముందు ఇందుర్తిలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అనారోగ్యంతోబాధపడుతున్న మైనార్టీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్కే చాన్ పాషా ని మాజీ మార్క్ ఫైడ్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ తో కలిసి మంత్రి పరామర్శించి ఆరోగ్య విషయాలను తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ చేయడం లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, వంగర మల్లేశం, ఇందుర్తి గ్రామ శాఖ అధ్యక్షులు చింతపూల నరేందర్,మాజీ సర్పంచ్ పు ల్లూరు రాజు,పులి వీరవ్వ, హుస్నాబాద్ మార్కెట్ డైరెక్టర్ బొడిగే పరుశరాములు, కుతుబ్బుద్దీన్ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షాబుద్దీన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, ఎనగందుల లక్ష్మణ్,కూన బాలయ్య, సుందరగిరి తాజా మాజీ సర్పంచ్ మాజీ శ్రీ మూర్తి రమేష్, సుద్దాల ప్రవీణ్, మాజీ ఉపసర్పంచ్ తోట సతీష్, డాక్టర్ బి రాజేందర్, కొడకండ్ల సామామూర్తి, బుర్ర పరశురాములు, బుర్ర వెంకటేష్,గట్టు రామకృష్ణ, అందే పరుశు రాములు, ఎండి బాబు మియా, అందే సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజా విశ్వాసాన్ని చూరగొన్నాం.

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - వార్షిక క్రైమ్ రిపోర్ట్ విడుదల చేసిన ఎస్పీ**

**- నేరాల నియంత్రణకు పోలీస్ శాఖ ప్రత్యేక కార్యక్రమాలు**

**సూర్య రాజన్న సిరిసిల్ల**
శాంతి భద్రతల పరిరక్షణలో రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఎస్పీ 2024 సంవత్సరానికి గాను వార్షిక క్రైమ్ రిపోర్ట్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు శాఖపై ప్రజల్లో పెరిగిన నమ్మకంతో ఈ సంవత్సరం గత సంవత్సరం కంటే అధికంగా ఫిర్యాదులు అందాయని వెల్లడించారు. ప్రజా ఫిర్యాదులను పరిష్కరించడంలో జిల్లా పోలీస్ శాఖ మెరుగైన పనితీరు కనబరిచిందని ఆయన వెల్లడించారు.జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదు అందిన ఐదు నుంచి ఆరు నిమిషాల సగటున పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారని ఎస్పీ వివరించారు. జిల్లాలో నేరాలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ తరపున అనేక కార్యక్రమాలను చేపట్టామని,ముఖ్యంగా మహిళలపై నేరాలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన షీ టీం లతో వేధింపుల నుండి మహిళలను కాపాడమన్నారు. యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా ఉండేందుకు గంజాయి,నాటు సారా లాంటి మత్తు పదార్థాలను నివారించేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుందన్నారు.దోస్తీ మీట్ కార్యక్రమం ద్వారా క్రీడా



పోటీలను నిర్వహించి యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు కృషి చేశామని ఎస్పీ తెలిపారు.పాఠశాలల్లో యాంటీ డ్రగ్ క్లబ్ లు ఏర్పాటు చేయడం, 5కే, 2కే రన్లు నిర్వహించడం ద్వారా కూడా యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించామని ఆయన తెలిపారు. 2024 సంవత్సరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగక ుండా పార్లమెంటు ఎన్నికలను నిర్వహించామని, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పర్యటనలను కూడా విజయవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్ శాఖ తరపున గట్టి చర్యలు తీసుకున్నామని వెల్లడించిన ఎస్పీ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లను ఎప్పటికప్పుడు చేపట్టడం ద్వారా ప్రమాదాల నివారణకు కృషి చేశామన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు, ఫోక్సో, కేసులు దొంగతనాల కేసులను సకాలంలో చేదించి బాధితులకు న్యాయం చేశామని ఆయన తెలిపారు. విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేసి గ్రామీణ ప్రజలతో పోలీసు శాఖకు సత్సంబంధాలు ఉండేలా కృషి చేశామని, దీంతో నేరాలను అదుపు చేసేందుకు అవకాశం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవో సంఘం కరీంనగర్ రూరల్ యూనిట్ నూతన కమిటీ ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టీఎన్జీవోల సంఘ భవనంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం ఎన్జీవోల సంఘం కార్యదర్శి సంఘం లక్ష్మణరావు ఎన్నికల అధికారిగా కరీంనగర్ రూరల్ యూనిట్ ఎన్నికలను నిర్వహించారు. ప్రతి పదవికి సింగిల్ నామినేషన్ రావడంతో ఎన్నికలను మొత్తము ఏకగ్రీవమైనట్టు కార్యవర్గాన్ని ఎన్నికల అధికారి ప్రకటించారు. ఈ సందర్భంగా టిఎన్జీవోల జిల్లా అధ్యక్షులు, ఎంప్లాయిస్ జేఏసి చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ఎన్నికైన ప్రతి రూరల్ యూనిట్ సభ్యునికి శుభాకాంక్షలు చేస్తూ ఎన్నికైన సభ్యునికి శాలువా, పూలమాలతో సత్కరించడం జరిగింది. రాబోయే రోజుల్లో వారు సంఘానికి సంఘ కార్యక్రమాలకు కట్టుబడి సంగటితంగా ఉండి ఉద్యోగుల సమస్యలపై పోరాడుతూ సంఘానికి, సంఘ సభ్యులకు చేయూతను అందిస్తూ క్రమశిక్షణతో ఉండి అటు ఉద్యోగానికి ఇటు సంఘానికి జవాబుదారీగా పనిచేయాలని కోరడం జరిగింది. ఇది సర్వీస్ యూనియన్ అని ఎలాంటి లాభాబీక్ష లేకుండా సేవ చేసే వారి నాయకులవుతారని నాయకుడి కోసం ఎదురు చూడవలసిన అవసరం లేదని బాధ్యత తీసుకొని పని చేస్తే మనమే నాయకులవుతామని అన్నారు. రూరల్ యూనిట్ అధ్యక్షుడుగా కోదూరి వాస్తవిక్ గౌడ్, కార్యదర్శిగా కొమ్మెర శ్రీనివాస్ రెడ్డి, ట్రెజరర్‌గా గాలి బాలాజీ ఎన్నికవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోల కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, రాజేష్, భరద్వాజ్, హర్మీందర్ సింగ్, నేరేల్ల కిషన్, పత్తేం శ్రీనివాస్, రాజు, అంబరీష్,అజయ్ కుమార్, నారాయణ, పూర్ణ చందర్, గిరిధర్ రావు, రూరల్ యూనిట్లో ఎన్నికైన సభ్యులు మహేందర్ విజయలక్ష్మి రాజు స్వర్ణలత సాయి కిషోర్ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి

**సూర్య, హుజురాబాద్**

కేజిబివి, సర్వ శిక్ష అభియాన్ లలో పనిచేసే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం ఈనెల 26వ తేదీన హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపట్టిన ధర్నాలు జయప్రదం చేయాలని టిపిటిఎఫ్ రాష్ట్ర నాయకులు గుంటి ఎల్లయ్య కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కేజిబివి, యూఆర్ఎస్ సమగ్ర శిక్ష ఉద్యోగులు న్యాయపరమైన సమస్యల పరిష్కారానికై 10వ తేదీ నుండి నిరసన కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణం అన్నారు. న్యాయమైన కోర్కెల సాధన కోసం చేస్తున్న నిరసనకు మద్దతుగా నిరసనను మరింత ఉధృతి చేసేందుకై టీపీటీఫ్ ఆధ్వర్యములో ధర్నా కార్యక్రమం చేపట్టడడం జరుగుతుందని ఆయన అన్నారు. ధర్నాను విజయవంతం చేయడానికి ఉపాధ్యాయులు, సమగ్రశిక్ష ఉద్యోగులు, ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వేల సంఖ్యలో తరలిరావాలని కోరారు. కస్తూరిబా పాఠశాలలు ఏర్పాటు చేసి అందులో బోధన, భోధనేతర సిబ్బందితో వెట్టిచాకిరి చేయిస్తున్నారని, గురుకుల పాఠశాల మాదిరిగా వీరికి సర్వీస్ రూల్స్ ను రూపొందించి ఇతర ప్రభుత్వ ఉపాధ్యాయులకు వర్తించే అన్ని రకాల సౌకార్యాలు కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హుజురాబాద్‌లో జరిగిన ధర్నా సన్నద్ధత సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి, కాంట్రాక్టు వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్, శంకరపట్నం మండల ప్రధాన భాద్యులు జి. చంద్రమౌళి, బి. శ్రీధర్, కె. తిరుపతి, పి. సంజీవయ్య, ఈ. సంపత్ కుమార్, కె. అన్నపూర్ణ, యం. రవీందర్, పి. తిరుపతి, రామకృష్ణ, సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని నిరసన

**సూర్య కరీంనగర్ టౌన్**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటలను పట్టుకొని ఆయనను స్మరించుకుంటూ గేటు ముందు కేంద్ర మంత్రి అమిత్ షా ను బర్తరఫ్ చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్‌ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అవమాన పరచడం చాలా బాధాకరమని వారు అన్నారు భారత రాజ్యాంగం పైన ప్రమాణం చేసి దేశ ప్రజలకోసం పని చేస్తా అని హామీ ఇచ్చి మంత్రి పదవిలో కొనసాగుతున్న అమిత్ షా అంబేద్కర్‌ని భారత రాజ్యాంగ పరిధిలో జరిగిన ఎన్నికలలో గెలిచి రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగానికి కట్టుబడి ఉంటా అని చెప్పి ఈరోజు ప్రపంచం మేధావిని అవమాన పరచడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ యూనివర్సిటీ కమిటీ నాయకులు రాజు, భాష, దీక్షిత్, రాకేష్,ఉదయ్,శివ,గణేష్, కళ్యాణి,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ సోదరులకు నూతన వస్త్రాల పంపిణీ

**సూర్య జమ్మికుంట**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మారుతి నగర్‌లో క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేదలకు గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అంబాల లత ప్రభు లు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభు మాట్లాడుతూ హిందువులకు దసరా పండుగ సందర్భంగా, ముస్లింలకు రంజాన్, బక్రీద్ సందర్భంగా నిరుపేదలకు దుస్తులు పంపిణీ చేసిన విధంగా, క్రిస్మస్ పండుగ సందర్భంగా కూడా తమకు, దాత నందిని డ్రెసెస్ వారి సహకారంతో సుమారు 30 మందికి షుమారు 15 వేల విలువ చేసే దుస్తులను అందించడం ఆనందకరమని అన్నారు. ప్రతి ఒక్కరు కూడా తమ ప్రాంతంలో ఉన్న నిరుపేదల పట్ల జాలి, కరుణ మానవత్వంతో ఉంటూ సేవా భావంతో తోచిన సహాయాన్ని తమ శక్తి మేరకు అందిస్తూ ఆదుకోవాలని కోరారు. క్రిస్టియన్ సోదర, సోదరి మణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

## హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక మందనపై కేసులు నమోదు చేయాలి

**సూర్య, హుజురాబాద్**

పుష్ప 2 సినిమా హీరో అల్లు అర్జున్, హీరోయిన్ రష్మిక మందన లపై అదనపు కేసులు నమోదు చేయాలని చిక్కడపల్లి పోలీసులకు సేవ్ ద ఇండియన్ కాన్స్టిట్యూషన్ సంస్థ చైర్మన్ న్యాయవాది కొత్తూరు రమేష్ మంగళవారం ఫిర్యాదు చేశారు. సంధ్య థియేటర్‌లో జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి మరణానికి సంబంధించి, రేవతి కుమారుడు తీవ్రంగా గాయపడిన విషయంలో పోలీసులు నమోదు చేసిన కేసులతో పాటు అదనంగా మరో కేసు నమోదు చేయాలని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ కేసులో సెక్షన్ 177 మోటార్ వెహికల్ యాక్ట్ 1988 ప్రకారం అనుమతులు లేకుండా సినిమా యాక్టర్ అల్లు అర్జున్ తన సన్ రూఫ్ కార్ నుండి ప్రజలకు అభివాదం చేస్తూ అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించడం జరిగిందని, ఈ యొక్క ప్రోగ్రాంకు హీరోయిన్ రష్మిక మందన కూడా హాజరవడం జరిగిందని, అందువల్ల వారిపై అదనంగా సెక్షన్ 177 మోటార్ వెకిల్ ఆక్ట్‌పై కేసు కూడా నమోదు చేయాలని పోలీసులకు పంపిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## భారత్ బ్రాండ్ స్కీమ్ ప్రోడక్ట్ వాహనాలను ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కేంద్ర ప్రభుత్వం, నాఫెడ్ ఆధ్వర్యంలో భారత్ బ్రాండ్ స్కీమ్ పేరిట ప్రవేశపెట్టిన నిత్యవసర వస్తువుల వాహనాలను మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నాఫెడ్ స్టేట్ డిప్యూటీ మేనేజర్ పట్నాయక్, నైవేద్యం ఫుడ్స్ నిర్వాహకులు బోనగిరి సంతోష్ లతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. భారత్ ప్రోడక్ట్ స్కీమ్ లో 30 రూపాయలకే కిలో భారత్ అటా పేరుతో గోధుమపిండి, 70 రూపాయలకే కిలో భారత్ దాల్ పేరుతో శనగ పప్పు, 34 రూపాయలకి కిలో భారత్ రైస్ పేరుతో బియ్యం సబ్సీడీ ధరలలో ప్రజలకు నిత్యావసర సరుకులు ఇంటి వద్దకే వ్యాన్లలో చేరవేయనున్నారు. ఈ స్కీమ్‌ని తెలంగాణలో శ్రీ నైవేద్యం ఫుడ్స్ వారు డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నారు. ఈ భారత్ ప్రొడక్ట్స్ కొనుగోలు చేయటానికి ప్రజలు వారి పేరు, ఫోన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది.

## శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్ ముగింపు సమావేశం

**సూర్య తిమ్మాపూర్**




కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం వారం రోజులపాటు ఈ ఈ ఈ డిపార్ట్మెంట్లో జరిగిన వర్క్ షాప్ ముగింపు సమావేశాన్ని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వారం రోజుల పాటు నేర్చుకున్న అంశాలను విద్యార్థులు తూచా తప్పకుండా పాటించాలని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారం రోజులపాటు జరిగిన వర్క్ షాప్ అంశాలను ప్రాక్టికల్‌గా అన్వయించు కోవాలని తెలియజేశారు. ఈ ఈ ఈ డిపార్ట్మెంట్ విభాగాధిపతి ఓదెలు యాదవ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కంప్యూటర్ రంగంలో కాకుండా విద్యుత్తు రంగంలో కూడా ఉత్పత్తిలో వస్తున్న మార్పులను తెలుసుకోవాలని కోరారు. అన్ని రంగాల కంటే విద్యుత్ రంగం దేశానికి ప్రాముఖ్యమని తెలియజేశారు. ఎస్ ఆర్ విశ్వవిద్యాలయం నుండి విచ్చేసిన ముగ్గురు రిసోర్స్ పర్సన్‌లు డా.చందన్ కుమార్ శివ, డా. వేదిక్, డా. సచ్చితానంద సేన్ ఈ వర్క్ షాప్ అంశాల పైన వారం రోజులపాటు జరిగిన విషయాలను సమగ్రమైన విజ్ఞానాన్ని విద్యార్థులకు క్లుప్తంగా తెలియజేశారు. ఈ ప్రోగ్రాంలో వివిధ డిపార్ట్మెంట్ విభాగాధిపతులు కోఆర్డినేటర్ వేణుమాధవ్ అధ్యాపకులు అలాగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడిగా ఐలయ్య

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ మండల అధ్యక్షుడిగా పెద్ద పాపయ్య పల్లి కు చెందిన మాదం ఐలయ్యను నియమించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాస్ తెలిపారు. బీసీల ఐక్యత కోసం, హక్కుల సాధన కోసం సంఘం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సదానందం, ఐలయ్య గౌడ్, దాసరి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణవేణి స్కూల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి శ్రీకృష్ణవేణి హై స్కూల్లో మంగళవారం ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రిస్మస్ పండగ గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా జి.ముకుంద రెడ్డి జిల్లా సిపిఎం సెక్రటరీ సభ్యులు, యు. శ్రీనివాస్ సీఐటీయూ ఉపాధ్యక్షులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబరాజు, ఇన్చార్జ్ మేడిశెంబయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వివేకానంద లిటిల్ జీనియస్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య గంగాధర**



క్రిస్మస్ పండగ సందర్భంగా మధురానగర్‌లోని వివేకానంద లిటిల్ జీనియస్ స్కూల్‌లో క్రిస్మస్ వేడుకలు జరిపినట్లు పాఠశాల చైర్మన్ లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సెలబ్రేషన్‌లో భాగంగా పిల్లల పాటలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పిల్లలందరికీ, ప్రిన్సిపాల్ ఉషారాణి స్వీట్స్, చాక్లెట్స్ పంపిణీ చేసి వారిని అభినందించారు.

# మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలి

## - పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. మంగళవారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని అంత గొప్ప దేశానికి రాజ్యాంగ నిర్మాత అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని అన్నారు. బిజెపి, ఆర్ఎస్ఎస్ లు ఆయన రాసిన రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్నాయని ఆరోపించారు. పదేపదే అంబేద్కర్ ను తలిచే బదులు ఏ దేవుడినైనా స్మరించుకున్న స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బాధాకరమని తమకు అంబేద్కర్ దేవుడని అన్నారు. తమ దేవుడిని అవమానించేలా మాట్లాడిన అమిత్ షా తక్షణమే క్షమాపణ చెప్పాలని తన పదవికి రాజీనామా చేయాలని ఈ సందర్భంగా ఎంపీ వంశీకృష్ణ డిమాండ్ చేశారు.

**- ప్రోటోకాల్ రచ్చ**

పెద్దపెల్లి పార్లమెంటు పరిధిలో ప్రోటోకాల్ రగడ రాజుకుంటుంది. పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ అధికారిక సమావేశాలకు తనకు సమాచారం ఇవ్వడం లేదంటూ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బహిరంగంగా చెప్పడం చర్చకు దారి తీసింది. తన విషయంలో ప్రోటోకాల్ పాటించడం లేదంటూ ఆయా జిల్లాల అధికారులు తనకు చెప్పకుండానే అధికారిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత నెలలో పెద్దపల్లి లో జరిగిన యువ వికాస సభలో సైతం తనకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం లేదని అధికారిక కార్యక్రమాలకు సమాచారం ఇవ్వడం లేదంటూ సభకు హాజరైన ముఖ్యమంత్రి కి తెలియజేశారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం గడ్డం వెంకటస్వామి (కాకా) వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రకటించగా అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయా ల్లో కాకా వర్ధంతి వేడుకలను నిర్వహించగా పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మాత్రం పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ అగ్రకుల మైండ్ సెట్ తో పనిచేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. తన విషయంలో ప్రోటోకాల్ పాటించకపోవడం సరికాదని ఇప్పటికే ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి, చీఫ్ సెక్రటరీ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సమావే శంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల స్వరూప, కాంగ్రెస్ నాయకులు భూషణ వేణి రమేష్ గౌడ్, సజ్జద్, ఉనుకొండ శ్రీధర్ పటేల్, నల్లాల కనకరాజు, బండారి సునీల్ గౌడ్, గంగుల సంతోష్, కొలిపాక సంపత్, శ్రీనివాస్, కీర్తి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బి.జె.పి.బూత్ అధ్యక్ష కార్యదర్శుల ఎన్నిక

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సంస్థాగత పర్వం 2024 కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ పలు బూత్‌లకు అధ్యక్ష కార్యదర్శులను మంగళవారం ఎన్నుకున్నారు. పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు కావేటి రాజగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలారపు పర్వతాలు, టౌన్ ఇన్చార్జ్ శంకర్, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్ ఆధ్వర్యంలో 60వ బూత్ అధ్యక్షులుగా సిందే శివ సాయి, ప్రధాన కార్యదర్శిగా బొడ్డుపల్లి శ్రీనాథ్, 61వ బూత్ అధ్యక్షునిగా సొల్లూరి మణికంఠ, కార్యదర్శిగా గాండ్ల ఆంజనేయులు, 62వ బూత్ అధ్యక్షునిగా బొడ్డుపల్లి బాలాజీ, కార్యదర్శిగా వేణుగోపాల్, 63వ బూత్ అధ్యక్షులు పంపాటి శ్రీకాంత్,కార్యదర్శిగా ఉనుకొండ మహేష్‌లను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీకాంత్, కరుణాకర్, సాగర్, అంజి, హరీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో ముందస్తు క్రిస్మస్ & వైట్ కలర్-డే వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కల వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ముందస్తు క్రిస్మస్, వైట్ కలర్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రీ-ప్రైమరీ విద్యార్థిని, విద్యార్థులు తెలుపు రంగు దుస్తులలో అలరించారు. వారు చేసిన నృత్యాలు మరియు శాంటా క్లాజ్ వేషధారణ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల. శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## రోజుకు 50 ఇండ్లు తగ్గకుండా సర్వే చేయాలి

**- 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి**

**- మంథని డిఎల్ పి ఓ కే. సతీష్ కుమార్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ప్రతి రోజుకు 50 ఇండ్లు తగ్గకుండా సర్వే చేయాలని మంథని డిఎల్ పిఓ కె.సతీష్ కుమార్ అన్నారు. రామగిరి మండలం సుందిళ్ల గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను డిఎల్ పిఓ కె.సతీష్ కుమార్ ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. అలాగే సర్వే జరుగుతున్న క్రమంలోనే 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని కార్యదర్శి ని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఈ నెల 30వ తేదీ వరకు పూర్తి చేయాలని, ప్రతి రోజూ సర్వేను ఉదయం 7.00 గంటలకే ప్రారంభించాలని తెలిపారు. ఇట్టి సర్వేను అతి ముఖ్యమైనదిగా భావించి గడువు తేదీలోగా పూర్తి చేయాలని సర్వే పూర్తి అయ్యేంత వరకు ఎటువంటి సెలవులు ఉండవని ఆదేశించారు. తదనంతరం గ్రామంలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని ఆదేశించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి బి.రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## సీ అండ్ ఎండీ చేతుల మీదుగా లాంగ్ వాల్ అవార్డు అందుకున్న డీజీఎం

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి డే-2024 ఉత్సవాల సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో సోమవారం రాత్రి సీ అండ్ ఎండీ నునావత్ బలరాం నాయక్ చేతుల మీదుగా అడ్రియాల గని డీజీఎం కోడెం జనార్ధన్ ఉత్తమ లాంగ్ వాల్ అవార్డును అందుకున్నారు. సింగరేణి వ్యాప్తంగా అడ్రియాల గనిలో లాంగ్ వాల్ పనితీరు మెరుగు గా ఉండడంతో ఉత్తమ లాంగ్ వాల్ అవార్డును ఈ గనికి కేటాయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు జి. వెంకటేశ్వర్ రెడ్డి, డి. సత్యనారాయణ రావు, సీఎంఓఏ అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పికెఓసీపీకి బెస్ట్ పెర్ఫార్మన్స్ అవార్డు అందించిన సి అండ్ ఎండి

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో "సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని" పురస్కరించుకుని కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించిన వేడుకల్లో మణుగూరు పికె ఓసీపీ "టెక్నాలజీ వైజ్ బెస్ట్ పెర్ఫార్మింగ్ మైన్" గా 3వ సారి ప్రథమ స్థానం సాధించినందుకు రోలింగ్ షీల్డ్‌ను సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, కలెక్టర జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్‌లు పికె ఓసీపీ ప్రాజెక్ట్ ఆఫీసర్ మరియు సిఎంఓఏఐ అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్‌కి అందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ లు వెంకటేశ్వర్ రెడ్డి(పా), డి.సత్యనారాయణ రావు(ఆపరేషన్స్), పికె ఓసీపీ ప్రాజెక్ట్ ఇంజనీర్ వీరభద్రుడు, మేనేజర్ కె.సురేష్ కుమార్, బేస్ వర్క్ షాప్ ఇన్చార్జ సుదర్శన రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కళాకారుల సంబరాలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



అసెంబ్లీ సమావేశాల్లో సాంస్కృతిక సారథిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల పెద్దపల్లి బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కళాకారులు మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే విజయ రమణా రావు, సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రకటన పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాకారులు దుబాసి శ్రీనివాస్, గాజుల రమేష్, పూసాల రమణ చారి, ఆంబాల సతీష్, రజాక్, వడ్లకొండ రవి వర్మ, పెనుగొండ ఎల్లయ్య, బందెల సంపత్, సింగరవెన సదయ్య, కొలిపాక దేవ, పుష్పలత, మేకల శ్రావణి, కలవేని రాణి, షహీన, కొండ్ర సునీత, రేవెల్లి గీత, కోట మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి విద్యాసంస్థల్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య-గోదావరిఖని**




ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా వందల కోట్ల మంది క్రైస్తవ సోదరులు జరుపుకునే క్రిస్మస్ పండుగ ముందస్తు వేడుకలు మంగళవారం పట్టణంలోని కృష్ణవేణి విద్యాసంస్థల్లో కన్నుల పండుగగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆ విద్యాసంస్థల డైరెక్టర్ మంజుల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ఏసుక్రీస్తు యొక్క జీవిత చరిత్ర, ఆయన పవిత్రతను విద్యార్థులకు వివరించారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని, ప్రతి ఒక్కరూ ఒకరినొకరు ప్రేమాభిమానాలతో జీవించాలని కోరారు. సర్వమత సమానత్వం అనే భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని అప్పుడే భారతదేశం ప్రపంచానికి మరింత ఆదర్శవంతమైన దేశంగా తీర్చిదిద్దబడుతుందని అన్నారు. అన్ని మతాల ప్రజల మనోభావాలను తమ కృష్ణవేణి విద్యా సంస్థలు గౌరవించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు ఏసుక్రీస్తు జననం గూర్చి తెలియజేసే ప్రదర్శనలు, క్రిస్మస్ తాత వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## ప్రేమాస్వరూపి క్రీస్తు

**- రచయిత సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్**

**సూర్య-పెద్దపల్లి రూరల్**



ప్రేమాస్వరూపి క్రీస్తు అని రచయిత సామాజిక కార్యకర్త పల్లె శాంతిరాజ్ పేర్కొన్నారు. పెద్దపల్లి మండలంలోని శ్రీ చైతన్య విద్యా భారతి ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకకు ఆయన విచ్చేసి మాట్లాడారు. ప్రేమానురాగాలు ప్రశ్నార్ధకమవుతున్న ఈ దినాలలో క్రీస్తును ఆశ్రయించిన వారికి మనశ్శాంతితో జీవిస్తారని తెలిపారు. గ్రామస్థాయిలోకి మాదక ద్రవ్యాలు వస్తున్న నేపథ్యంలో పిల్లలు గంజాయికి బానిస కాకుండా సత్ప్రవర్తనతో జీవించాలని అన్నారు. కరస్పాండెంట్ లక్ష్మీనారాయణ పల్లె శాంతరాజును శాలువాతో సత్కరించారు. అనంతరం కరస్పాండెంట్ కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం రజిత, పరశురాం, శ్రీనివాస్, కరుణాకర్, సుజాత, శ్రీలత, స్వీటీ, హర్షిని, శివాని, రజిత, స్వప్న, శ్రీనివాస్, లతలు పాల్గొన్నారు.

## ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని కాసులపల్లి ట్రినిటీ ఉన్నత పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అడప బాపురెడ్డి మాట్లాడుతూ ఏసుప్రభు యొక్క బోధనలు, ప్రభు యొక్క జీవితా జీవిత సత్యాలు మార్గాలు వివరించి ప్రభువు అందరిని ఆశీర్వదించి సమాధానం విజ్ఞానాన్ని సన్మార్గణాన్ని ప్రసాదించాలని క్రిస్మస్ ముందస్తు శుభాకాంక్షలు విద్యార్థులకు పోషకులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి సువార్త, డి బాపు, రామస్వామి, అవినాష్, బృందా గీతాలు, ప్రార్థన గీతాలుగీతాల పాడి అందరిని భక్తి పారవశ్యంలో, బోధనలతో ముంచేశారు,ఇన్చార్జ్ భూదేవి,ఉపాధ్యాయులు మీ సమ్మయ్య, ఎం. గీతా, బి మంగ, సౌందర్యలు. పాల్గొనగా విద్యార్థులు క్రిస్మస్ తాత, యూదుల రాజు, యాదవుల వేషధారణలతో ప్రిన్సి, మరియా శాంతా క్రేజీ, వేషాలతో విద్యార్థులకు చాక్లెట్లు మిఠాయిలు పంచి అందరికీ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

## ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈ నెల 28 న జగిత్యాల జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఇంటర్వ్యూలో నిర్వహించడం జరుగుతుందని ఉపాధి కల్పన అధికారి సత్తమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి తెలిపారు.

# ఈనెల 27న జరిగే మహాసభను జయప్రదం చేయండి

**సూర్య-కోరుట్ల**


మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 27న జగిత్యాలలోజరిగే మహాసభలు జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఉస్మాన్ కోరారు. కోరుట్ల పట్టణంలోని పురపాలక సంఘంలోని పారిశుద్ధ కార్మికుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రధానం గా కనీస వేతనం 26 వేల రూపాయలు పెంచాలని కాంటాక్ట్ కార్మికులందరినీ పర్మిట్ చేయాలని గత కొన్ని ఏళ్లుగా పోరాటాలు చేసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించాయని పేర్కొన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం కార్మికుల పక్షాన ఉండి



నిరంతరం పనిచేసే మున్సిపాలిటీ కార్మికులకు ప్రభుత్వ పరంగా వేతనంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమస్యల పరిష్కారం కొరకు చర్చించుటకు మున్సిపల్ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ రాష్ట్ర మహాసభలు ఈనెల 28న హైదరాబాదులో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని అలాగే జగిత్యాల జిల్లా మహాసభ ఈనెల 27న జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు మెట్టుపల్లి, కోరుట్ల, జగిత్యాలతో పాటు రాయికల్, ధర్మాపురి పట్టణంలోని మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అలాగే వారి యొక్క సభ్యత్వాన్ని పునర్దించుకోవాలని ఈ మహాసభ పిలుపునిస్తుందన్నా రు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా పట్టణ కార్యదర్శి ఎన్.ఎం రాధా ఏఐటి యుసి నాయకులు పాల్గొని మాటాడారు. అనంతరం నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది అధ్యక్షులుగా చిట్యాల నవీన్, ప్రధాన కార్యదర్శిగా రాగుట్ల సాయికుమార్, కోశాధికారిగా ఎర్ర రాజకుమార్, ఉపాధ్యక్షులు ఉప కార్యదర్శిగా చిట్యాల రాజనర్సయ్య, మోతే చంద్రప్రకాష్,కార్యవర్గ సభ్యులుగా లక్ష్మి సుగుణ, భారతి, కనుకవ్వ,గంగారం, అశోక్, సాయినాథ్, తెడ్డు సాయిలు తదితరులను ఎన్నుకున్నారు.

## రైతు దినోత్సవం సందర్భంగా వాల్మీకి ఆవాసానికి చేయూత

**సూర్య జగిత్యాల**



సేవాభారతి ఆధ్వర్యంలో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసానికి పట్టణంలోని బచ్ పన్ స్కూల్ యాజమాన్యం ఆర్థిక సాయం అందించారు. డిసెంబర్ 23 రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో రైతు మేళ కార్యక్రమం ఏర్పాటు చేశారు.రైతుల వేషధారణలో విద్యార్థులు కూరగాయలు విక్రయించారు. ఈ కార్యక్రమం ద్వారా రు.11,346 డబ్బు సమకూరింది. కాగా ఆ మొత్తాన్ని వాల్మీకి ఆవాసానికి సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బచ్ పన్ స్కూల్ కరస్పాండెంట్ వెల్మ నవీన్ రెడ్డి, సమతా రెడ్డి,రాణి, జీవన్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన నిధుల ప్రోసిడింగ్ కాపీల అందనేత

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండలం ఎర్ధండి గ్రామానికి శ్రీ రాజ రాజేశ్వర కమ్యూనిటీ హాలుకై ఇందూరు పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఎంపీ లాడ్స్ ద్వారా మంజూరైన 3.5లక్షల నిధుల ప్రోసిడింగ్ కాపీలను బీజేపీ మండలం అధ్యక్షులు బాయి లింగ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులకు అందజేసినారు. వారితోపాటు బీజేపీ మండలం ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్, యాదవ్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీధర్ రెడ్డి, మాజీ మండలం అధ్యక్షులు బట్టు జాకారయ్య, మండలం ఉపాధ్యక్షులు తిరుమల చారి, కిసాన్ మోర్చా మండలం అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, బూత్ అధ్యక్షులు దాసరి రాజేందర్, రాజేందర్ శక్తి కేంద్ర ఇంచార్జ్ గణేష్, బీజేవైఎం నాయకులు రాజేందర్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామంలో దొంగలు పడ్డారు

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కల్వ కోట గ్రామంలో సోమవారం రోజు అర్ధరాత్రి దొంగలు తాళం వేసిన ఉన్న ఒక దేవాలయం, నలుగురి ఇండ్లలోని తాళాలు పగుల గొట్టి బీభత్సం సృష్టించారు.ఐతే మూడు ఇండ్లలో ఏమి దొరికాక పోగ గడ్డ మీది రాకేశ్ ఇంటిలో బీరువాలో ఉన్న 3తులాల బంగారు ఆభరణాలు, 3తులాల వెండి 35వేల నగతు,స్థానిక దుర్గ మ్మ ఆలయంలోని హుండీలోని నగదును దొంగించినట్లు తెలుస్తుంది. మంగళవారం రోజు స్థానికులు ఇచ్చిన సమాచారంతో డాగ్ స్క్వాడ్‌తో ఫింగర్ ప్రింట్‌లను తనిఖీ చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య మెట్‌పల్లి**



ఇబ్రహీంపట్నం మండలం వేముల కూర్తి గ్రామానికి చెందిన లక్ష్మికి చికిత్స నిమిత్తం ఎల్ఓసి చెక్కు మంజూరు కాగా మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లక్ష్మికి లక్ష రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు తదితరులు ఉన్నారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే

**- ఆర్డీవో ఎన్. శ్రీనివాస్.**

**సూర్య మెట్‌పల్లి**



వయోవృద్ధులైన కన్న తల్లి దండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని వారిని విస్మరిస్తే శిక్షార్హులేనని, జైలు శిక్ష, జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని మెట్‌పల్లి ఆర్డీవో, వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ ఎన్.శ్రీనివాస్ అన్నారు.మంగళవారం ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ రచించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాన్ని,అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కేసుల్లో ట్రిబ్యునల్ తీర్పులను పాటించని వారికి 6 నెలల పాటు జైలు శిక్షతో పాటు,జరిమానా విధిస్తామని హెచ్చరించారు.సీనియర్ సిటిజన్స్ మెట్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు ఒజ్జల బుచ్చిరెడ్డి, కార్యదర్శి సౌడాల కమలాకర్, కోశాధికారి వెల్మల ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు హమీద్

**సూర్య తంగళ్లపల్లి**



హ్యూమన్ రైట్స్ అవేర్నెస్ కార్యక్రమం హైదరాబాద్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మహమ్మద్ హమీద్ హాజరై, నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ జాతీయ అధ్యక్షులు మహమ్మద్ హర్షద్ ఖాన్, తెలంగాణ అధ్యక్షులు మొహమ్మద్ యూసుఫ్‌లను శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ వెంగని సాగర్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హిమవంతరావు జన్మదిన వేడుకలు

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలం లోని ఇటిక్యాల గ్రామ వాస్తవ్యులు, సామాజిక సేవకులు సాయ్యప్ప ట్రస్ట్ వైస్ చైర్మన్ చెన్నమనేని హిమంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో హిమవంత రావు ఆయురారోగ్యములతో ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బర్త్డే కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నీరటి శ్రీనివాస్,భూపతిపూర్ మాజీ సర్పంచ్ జక్కుల చంద్ర శేఖర్, నాయకులు సామల్ల వేణు, ఆదిరెడ్డి, కాటిపల్లి గంగారెడ్డి, మరిపెల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలకు న్యాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మొదటి ప్రయత్నంలోనే న్యాక్ బి ప్లస్ ప్లస్ గ్రేడ్ సాధించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ రెహానా ఇఫ్ఫత్ తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ న్యాక్ నిపునుల బృందం డిసెంబర్ 9, 10 వ తేదీలలో కళాశాల ను సందర్శించి విద్యా ప్రమాణాలను పరిశీలించిందని, మొదటి ప్రయత్నంలోనే ఈ విజయాన్ని సాధించి కళాశాలలో అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పడానికి మార్గం ఏర్పడిందని,డిగ్రీ కళాశాల అభివృద్ధి కోసం సంస్థ కార్యదర్శి కే సీతాలక్ష్మి అవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేసి ఈ గ్రేడ్ సాధించడానికి కీలకంగా వ్యవహరించిన వైస్ ప్రిన్సిపాల్, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్,బోధన, బోధనేతర సిబ్బంది,విద్యార్థినులు, విద్యార్థినిల తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థినిలను ప్రిన్సిపాల్ అభినందించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

**సూర్య మెట్‌పల్లి**



మెట్‌పల్లి పట్టణం, మండలంకు చెందిన సుమారు 60 మందికి ముఖ్యమంత్రి సహాయనిది మంజూరు కాగా మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ సుమారు 16 లక్షల 76 వేల ఐదు వందల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మాజీ ఎంపీపీ మారు సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

## మినీ స్టేడియం స్విమ్మింగ్ పూల్ ప్రారంభించండి

**- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**సూర్య జగిత్యాల**



జిల్లా కేంద్రంలోని ఎస్ కే ఎన్ ఆర్ మినీ స్టేడియం లో గల స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం పట్టణంలో మినీ స్టేడియం, ఇండోర్ స్టేడియం స్విమ్మింగ్ పూల్ ను ఆర్డీవోతో కలసి పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్టేడియంలో కావాల్సిన మరమ్మత్తులను చేయించాలని సూచించారు. స్విమ్మింగ్ పూల్ వాటర్ ని టెండరింగ్ ద్వారా శుభ్రపర చాలని, ఆవరణలో పిచ్చి మొక్కలను క్లీనింగ్ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట, ఆర్డీవో, మధు సూధన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, తహసిల్దార్ రామ్మోహన్, జిల్లా స్పోర్ట్స్ యూత్ అధికారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్రం బాగుండాలంటే మళ్లీ కెసిఆర్ సీఎం గ రావాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

సూర్య- కోరుట్ల

తెలంగాణ రాష్ట్రం బాగుండాలంటే మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ 15 లక్షల 64 వేల ఐదువందల రూపాయలు విలువ గల 56 చెక్కులు అలాగే కోరుట్ల పట్టణానికి చెందిన మోహిన్కు 60 వేల రూపాయల విలువగల ఎల్ఓసి, సంగెం గ్రామానికి చెందిన మల్లేశంకు 2 లక్షల విలువ గల ఎల్ఓసి, తిమ్మాయపల్లి గ్రామానికి చెందిన నరుసుకు ఒక లక్ష 15 వేల



రూపాయల విలువగల ఎల్ ఓ సిలను లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసి గద్దెనెక్కారని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సంవత్సరం పూర్తి చేసుకునికాలయాపన చేస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలలో కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయల తో పాటు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని అలాగే పెన్షన్లను నాలుగువేలు చేస్తామని చెప్పి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామనితెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కేసీ ఆర్ ను ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు చీటీ వెంకట్రావు, తోట నారాయణ ,దారిశెట్టి రాజేష్, కాశిరెడ్డి మోహన్ రెడ్డి, సుదవేణి భూమయ్య, బోలుమల్ల గంగాధర్ ,ఫాఇ%శీ%, బట్టు శ్రీనివాస్ ,రాయింపాషా తదితరులు పాల్గొన్నారు.

## ఇవీఎస్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో పెరియర్ రామస్వామి నాయకర్ వర్ధంతి

సూర్య యైటింక్లైన్ కాలనీ




రామస్వామి నాయకర్ వర్ధంతి మంగళవారం 8 ఇంక్లైన్ కాలనీ లోని తెలంగాణ చౌరస్తాలో ఇవీఎస్ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఇవీఎస్ ఎన్జీవోస్ చైర్మన్ ఇరికి మహేష్ మాట్లాడుతూ తమిళనాడులోని అధికారంలోకి వచ్చిన డీఎంకే పార్టీలో ఆయన ఆలోచనల నుండి పుట్టినవేనని హిందీ భాష వ్యతిరేక ఉద్యమం తో పాటు అణిచివేత అనేది ఏ స్థాయిలో ఉన్న అది నాకు శత్రువు అని పలికిన ధీరుడు కెరియర్ రామస్వామి అని కొనియాడా ఈ కార్యక్రమంలో చాట్ల సదానందం , తిరుపతి , అంకం కుమార్ , శ్రీనివాస్ బాదే వెంకటేష్ , మారపల్లి సాగర్ , బదే రాజలింగం , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెరియార్ వర్ధంతి వేడుకలు

సూర్య, హుజురాబాద్



పెరియార్ ఈవీ రామస్వామి 51వ వర్ధంతి వేడుకలు మంగళవారం హుజురాబాద్ పట్టణంలో మానవ వికాస వేదిక ఆధ్వర్యంలో జరి గాయి. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా రామస్వామి చేసిన పోరాటం ఎనలేనిది అన్నారు. ఈ కార్యక్రమంలో మానవ వికాస వేదిక రాష్ట్ర నాయకులు రెంటాల బుచ్చయ్య, జిల్లా అధ్యక్షులు భోగం రమేష్, బాబు, బొల్లారం చంద్రమౌళి, కలకోటి వెంకటేష్, కొంకటి సుందరయ్య, మిడిదొడ్డి రాజు, మోలుగురి ప్రభాకర్, కొత్తూరు రమేష్, పాక సతీష్, కలవల మల్లయ్య, బి. శ్రీనివాస్, ఆర్. రవితేజ, జి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ యువజన విభాగం గ్రామ శాఖ అధ్యక్షుల నియామకం

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలోజాతీయ బీసీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దండు వినోద్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ శాఖ అధ్యక్షులను బుధవారం నియమించడం జరిగిందని జాతీయ బిసి యువజన మండల అధ్యక్షుడు ఎక్కలదేవి జలందర్ యాదవ్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..బీసీలకు అన్ని రంగాల్లో హక్కులు పొందేవిధంగా ఉత్సహాంగా పోరాటం చేస్తామని పేర్కొన్నారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జాతీయ బిసి యువజన విభాగం జాతీయ కార్యదర్శి అమరగొండ అజయ్, బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వంగ వంశీకృష్ణ , మండల ఉపాధ్యక్షులు అబ్బసాని సందీప్, నాయకులు అభిషేక్, సాయి, మధు, భూమేష్ తదితరులు పాల్గొన్నారు.



## వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

సూర్య చందుర్తి



చందుర్తి మండలం జోగపూర్ గ్రామం లోని వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో ముందస్తు క్రిస్టమస్ వేడుకలను మంగళ వారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.పిల్లలు వివిధ వేషధారణలతో ఆటపాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకలలో పాఠశాల సిబ్బంది ప్రతిభ, మల్లీశ్వరి, సంధ్యారాణి, వనజ, మౌనిక, మాధవి, కవిత, శిరీష, అనిత, శ్రీలత,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సాగునీటి సహకార సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

సూర్య వెల్గటూర్



వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామంలోని ముక్తేశ్వర ఎత్తిపోతల సాగునీటి వినియోగదారుల సహకార సంఘం ఎన్నికలు మంగళవారం ఏకగ్రీవమైంది. అధ్యక్షులుగా గోళ్ల రాయలింగు, ఉపాధ్యక్షులు గా బిడారి భూమయ్య, కార్యదర్శి గా గాదాసు పోచయ్య కార్యవర్గ సభ్యులు గా సంఘ తిరుపతి, సంఘ సత్తమ్మ సింగం లచ్చయ్య, చేపూరి భూమయ్య,మాచర్ల రాజవ్వ, కుశనపల్లి లక్ష్మి ఎన్నికయ్యారు.వీరిని మాజీ సర్పంచ్ అనుమాల తిరుపతి, మాజీ ఎంపిటిసి అనుమాల మంజుల, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గోళ్ల తిరుపతి, సంఘ వింకటగిరి, సంఘ శ్రీధర్, శ్రీరాముల వీరన్న తదితరులు అభినందించారు.ఎన్నికల అధికారి యం సత్యనారాయణ ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.

## క్రిస్మస్ వేడుకలకు వెస్లీ చర్చి ముస్తాబు

సూర్య జగిత్యాల

జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలోని సీఎస్ఐ వెస్లీ చర్చిలో బుధవారం జరిగే క్రిస్మస్ ప్రార్థనలకు ముస్తాబయింది. ఈ వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరయ్యే భక్తుల కోసం ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. క్రిస్మస్ ప్రార్థనల అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు వేడుకల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపే సాంప్రదాయం వస్తుండగా, వేడుకలలో పాల్గొనాల్సిందిగా ఆలయ కమిటీ పెద్దలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆహ్వానం అందించారు. అంతేకాకుండా అధికార, అనధికార అధికారులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపనున్నారు. సిఎస్ఐ వెస్లీ చర్చి తో పాటు జగిత్యాల పట్టణంలోని యేసు రక్తం, హెబ్రోను, క్యాంపు సిఎస్ఐ చర్చి తో పలు చర్చిలు కూడా క్రిస్మస్ వేడుకలకు ముస్తాబు అయ్యాయి. క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరిపేందుకు ఆయా ఆలయాల కమిటీ సభ్యులు, క్రైస్తవ విశ్వాసులు ఏర్పాట్లలో తలమునకలయ్యారు.





## క్రిస్మస్ వేడుకల్లో మార్కెట్ చైర్మన్

సూర్య కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో బుధవారం రాష్ట్ర ప్రభుత్వం అధికారంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య పాల్గొన్నారు.కేక్ కట్ చేసి ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ మాట్లాడుతూ...క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయిస్తుందని. క్రిస్టియన్ సోదరుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ పాస్టర్ విధ్యానందం, తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు,మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా,మార్కెట్ డైరెక్టర్లు లింబయ్య,ప్రభాకర్ రెడ్డి,ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,మలమహానాడు మండల కన్వీనర్ మందాల శ్రీనివాస్,జిల్లా నాయకులు గొట్టే రుక్మిణి, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి,నాయకులు రాస రవీందర్ రెడ్డి,బొర్ర రవీందర్,బుర్ర రమేష్,ఉప్పుల గంగయ్య,బొడ్డు రమేష్,ప్రకాష్ ,చర్చ్ పాస్టర్లు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళా మృతి

సూర్య, వీణవంక

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన మామిడి రాజేశ్వరి (55) భర్త మొండయ్య గత కొంత కాలంగా మతిస్థిమితం లేకుండా తిరుగుతూ గత రెండు రోజుల క్రితం ఇంటి నుండి వెళ్ళి చల్లూరు గ్రామ శివారులోని మానేరులో శవమై తేలింది. దీని పై తల్లి మామిడి కనకమ్మ ఫిర్యాదు మేరకు శవాన్ని పోస్టుమార్టం చేయించి కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి మంగళవారం తెలిపారు.

## ధర్మారం ఆదర్శ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్

సూర్య ధర్మారం



ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మంగళవారం నాడు 6 వ తరగతి చదువుతున్న విద్యార్థులు కు సాంఘీక శాస్త్రం భారతీయ సంస్కృతి విభిన్న భాషలు , బిన్న ఆహారపు అలవాట్ల లో భాగంగా మంగళవారం ఫుడ్ ఫెస్టివల్ నీ నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఈరవేని రాజ్ కుమార్ తెలిపారు. విద్యార్థులు తెలంగాణ తో పాటు భారతదేశం వివిధ రాష్ట్రాలకు సంబందించిన వంటకాలను పిల్లలు స్వయంగా తయారుచేసుకొని,వంటల ప్రాముఖ్యత, ఆహారం వలన కలుగు ఆరోగ్య పరిస్థితుల పై వివరించటం జరిగిందని , తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణ పోటీలు నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ మాట్లాడుతూ మారుతున్న ప్రజల జీవన విధానంలో భారత దేశ మరియు తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను కాపాడే విధంగా విద్యార్థుల స్థాయి నుండే వివిధ కార్యక్రమాలను పాఠశాల లో నిర్వహించటం జరిగిందని . ఈ ఆహార ఉత్సవం ద్వారా విద్యార్థులు దేశం లో వ్యాపార వాణిజ్య పంటల పై అవగాహన కలుగుతుందని రైతుల యొక్క ప్రాముఖ్యత మరియు ఆహారపు విలువలు విద్యార్థులకు తెలుస్తాయని అని అయన తెలిపారు. ఈ కార్యక్రమం లో సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులు జావేద్, రమేష్, తిరుపతి శోభ, తరగతి ఉపాధ్యాయులు మమత,ధనలక్ష్మి ఇతర ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు

సూర్య, సెంటినరీ కాలనీ




లైన్స్ క్లబ్ ఆఫ్ సెంటనరీ కాలనీ మరియు రేకుర్తి కంటి ఆసుపత్రి కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో రామగిరి మండలం బేగంపేట గ్రామంలో కంటి పరీక్షలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి లయన్ గుండా శ్రీనివాస్ అన్ని ఏర్పాట్లు చేయగా బేగంపేట పరిసర ప్రాంతాల నుండి 90 మంది కంటి పరీక్షల కోసం రావడం జరిగింది. వారికి డాక్టర్ ప్రభాకర్, డాక్టర్ శరణ్య ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించారు. అనంతరం అందులో 50 మందికి కంటి ఆపరేషన్ల కోసం కరీంనగర్ లోని రేకుర్తి కంటి హాస్పిటల్ కి తీసుకెళ్లడం జరిగిందని, అలాగే లయన్ క్లబ్ ఎప్పుడు పేదలకు సహాయం చేయడంలో ముందు ఉంటుందని క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి అబ్బ కేశవరెడ్డి, డైరెక్టర్ లు మాది జడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, కళాధర్ రెడ్డి, మేకల మారుతి యాదవ్ మరియు బేగంపేట మాజీ ఎంపీటీసీ కుమారస్వామి, సందెల కుమారస్వామి, దాసరి శివ తదితరులు పాల్గొన్నారు.

# 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

## -నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించాలి -పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న 350 పడకల ఆసుపత్రి భవన నిర్మాణ పనులు రాబోయే 10 నెలలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రి భవన నిర్మాణం పనులను, గోదావరిఖని జనరల్ ఆసుపత్రిని, రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 350 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను తనిఖీ చేసి పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ దశలో ఉన్న పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యం ప్రకారం 10 నెలలలో ప్రజలకు



నూతన ఆసుపత్రి భవనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని సూచించారు. జనరల్ ఆసుపత్రిలోని జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, ఈ.ఎన్.టి, డెంటల్, ఏ.ఆర్.టి సెంటర్, న్యూ బ్లాక్ లను పరిశీలించిన కలెక్టర్ ఆసుపత్రి సిబ్బంది విధి నిర్వహణలో సమయపాలన పాటించాలని చెప్పారు. రోగులకు నిర్వహించే వివిధ పరీక్షల ఫలితాలు వెంటనే వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, టిఫా స్కానింగ్ సేవలు గర్భిణీ మహిళలు విస్తృతంగా వినియోగించుకునేలా చూడాలని అన్నారు. ఆస్పత్రిలోని పేషంట్లతో మాట్లాడి వారికి ఏ విధమైన వైద్య సేవలు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో జరుగుతున్న ఔట్ పేషంట్ సేవలు వివరాలను తెలుసుకున్న కలెక్టర్ ప్రజలకు మెరుగైన వైద్య సేవల ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా అందించాలని ఆసుపత్రి వర్గాలను ఆదేశించారు. అనంతరం రామగుండం తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి ఓటరు జాబితాలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులు, ధరణి దరఖాస్తుల వివరాలను తెలుసుకొని పెండింగ్  ఉండకుండ చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు సింగ్, ఆసుపత్రి ఆర్.ఎం.ఓ అప్పారావు, డిప్యూటీ తహసిల్దార్ ఈశ్వర్, ఇతర అధికారులు ఉన్నారు.

# ఫీజు రెగ్యులేషన్ గురించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నందు సమావేశం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



విద్య కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఆధ్వర్యంలో ఫీజు రెగ్యులేషన్ గురించి డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నందు సమావేశం నిర్వహించిందనీ ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు తెలిపారు. ఈ సమావేశంలో విద్యా కమిషన్ చైర్మన్  దృష్టికి  50వేల లోపు  ఫీజులు ఉన్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు డిఆర్సి(డిస్ట్రిక్ట్ రెగ్యులేటరీ కమిటీ) ఆధీనంలోకి రాకూడదు అని తెలియజేయడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పాఠశాలను కేటగిరి వైజ్ గా డివైడ్ చేయాలని కోరడం జరిగింది .  టీసి లేదా ఎన్ఓసి లేకుండా అడ్మిషన్ తీసుకోకూడదని అలాగే యుడైస్ ప్లస్ లో విద్యార్థిని తొలగించే అధికారం మండలా లేదా జిల్లా అధికారులకు కాకుండా స్టేట్ అధికారికి మాత్రమే ఉండే విధంగా చూడాలని కోరడం జరిగింది. నోటీస్ బోర్డ్ లో పొందుపరిచిన ఫీజులు కలెక్షన్ చేసుకునే విధంగా %=.ఫీ.జ%( రైట్ టు ఫీస్ కలెక్షన్) తీసుకురావాల్సిందిగా కోరడం జరిగింది అలాగే ప్రతి సంవత్సరం 15% ఫీజు పెంచుకునే అవకాశం కలిగించాలేని కోరారు. ఈ సమావేశానికి ట్రస్మా చీఫ్ అడ్వైజర్ యాదగిరి శేఖర్ రావు, స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి, యాదగిరి కన్వీనర్ రమణారావు, స్టేట్ స్పోక్స్ పర్సన్ జయసింహ గౌడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వెంకన్న, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాలరాజు, మంచిర్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి   మొదలగున వారు పాల్గొన్నారు.

# పారమిత విద్యాసంస్థలలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా  చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, క్రిస్మస్ తాత బొమ్మ చితలేఖనం  పోటీలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణ పిల్లలను ఆకట్టుకుంది. క్రిస్మస్ తాత(శాంతాక్లాజ్)  పిల్లలకు,ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్స్ అందజేశాడు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల  చైర్మన్ డా. ఈ ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో  పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు,రశ్మిత, ప్రసూన, వి.యు.యం. ప్రసాద్, వినోద్ రావు,టి.యస్.వి .రమణ, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు గోపీక్రిష్ణ, బాలాజీ, ప్రశాంత్, కవిత ప్రసాద్, శ్రీకర్, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏ.ఎన్.సి.లిటిల్ పాఠశాలలో ఘనంగా కిష్టమస్ వేడుకలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



మతంధ్వార మనుషుల్లో మానవత్వం పెంపొందించే విధంగా.. ముక్యంగా చిన్నారుల్లో మత సామరస్యం పట్ల అవగాహన కోసం అన్ని మతస్థుల పండుగలను మా పాఠశాలలో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఏ.ఎన్.సి. పాఠశాల డైరెక్టర్ హరి కృష్ణ నగరములోని  సీతరాంపూర్ లో గల ఏ.ఎన్.సి. లిటిల్ పాఠశాలలో  మంగళవారం రోజున ముందస్తు క్రిష్టమస్ వేడుకలను ఘనంగా నిర్వ్హహించారు. ఈ సందర్బంగా పాఠశాల ఆవరణలో ఏసుక్రీస్తు జన్మదిన వృతాంతం తెలిపే విధంగా  పూరీపాక నిర్మించారు. క్రిష్టమస్ ట్రీ ని తయారు చేసి వాటికీ విద్యుత్ దీపాలతో అలంకరించారు. అదేవిధంగా గాలి బుడగలతో పాఠశాల మొతాన్ని అందంగా అలంకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక పైన చిన్నారులు చేసిన నృత్యాలు అలరించాయి. ఏసుక్రీస్తు జననం పైన పిల్లలు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ వేడుకల్లో చిన్నారులతో పాటు... ఉపాధ్యాయులు కూడ ఆడిపాడారు. ఈ సందర్బంగా పాఠశాల డైరెక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ.. ఇలాంటి వేడుకల ధ్వార పిల్లలలందురు చిన్నతనంలోనే మానవులందరు సమానమనే భావన వారిలో పెంపొదుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ ఊటుకూరు మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వర ప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగళ సంతోష్ రెడ్డి, మరియు విద్యార్థులు, ఉపాధ్యాలు, బోదేనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి కొప్పుల

**సూర్య వెల్గటూర్**



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాంనూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మహిళా కార్యకర్త రాజమణి ఇంట్లో ముందస్తు క్రిస్మస్ వేడుకలు మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య ఆతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర, సోదరిమణ ులకు పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిష్ణ రెడ్డి, రామచంద్రం గౌడ్, జూపాక కుమార్, మూగల సత్యం,బిడారి తిరుపతి, పత్తిపాక వెంకటేష్, పోడేటి రవి,సనీల్, కుశనపల్లి రవి,పడిందాం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎగ్జాం పాడ్స్, పెన్నులు అందజేత

**సూర్య కరీంనగర్ టౌన్**

మేము సైతం యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ సుభాష్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో పదవ తరగతి తొమ్మిదవ తరగతి పిల్లలకి వారి యొక్క అవసరాల నిమిత్తం ఎగ్జాం పాడ్స్, పెన్నులు... కొమురెల్లి అశోకు స్వర్ణలత సాయి తేజ దాతల సహకారంతో పంపిణీ కార్యక్రమం చేయబడింది. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ స్కూల్ హెడ్మాస్టర్ టీచర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# అల్లు అర్జున్ మీద కాదు అసెంబ్లీలో చర్చ...

## - ఆసరా పెన్షన్స్ మంజూరు గురించి చర్చించాలి

## - బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు

**సూర్య మల్యాల...**



అల్లు అర్జున్ మీద కాదు అసెంబ్లీలో చర్చ ఆసరా పింఛన్లు మంజూరు గురించి చర్చించాలని  బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు డిమాండ్ చేశారు మంగళవారం మల్యాల మండలం తక్కలపల్లి గ్రామంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బిజెపి ఉపాధ్యక్షులు బింగి వేణు మాట్లాడుతూగత 6 సంవత్సరాల కాలం నుండి ఎలాంటి పెన్షన్ లు లేవు గత ప్రభుత్వము చేసిన పొరపాట్లు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వము చేస్తోంది.. ప్రభుత్వము ఏర్పడి 365 రోజులు అయిన కూడ ఒక్క పెన్షన్ ఇవ్వలేదు.. 4 వేలకుపెంచుతాం అన్నారు.. కనీసం భర్త చనిపోయి సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ వరకు వితంతు  పింఛన్లు కూడా మంజూరు చేయడం లేదన్నారు వితంతు పెన్షన్ మంజూరు కి ఉన్న షరతు ల తీసివేయాలి.. చనిపోయిన భర్త కి వృద్యాప్య పెన్షన్ ఉండి.. ఉంటే ఆ పెన్షన్ నీ మాత్రమే భార్య కి మార్పు చేసే అవకాశం ఉంది.. ఇది చాలా దారుణం.. భర్త చనిపోయి న ప్రతి మహిళ కి వితంతు పెన్షన్ ఇవ్వాలి.. అలాగే మీరు ఇచ్చిన హామీ పెన్షన్ ల మొత్తం ఎలాంటి కొర్రి ల లేకుండా మంజురు కీ కృషి చేయాలనీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.. ఎంతో మంది భర్త చనిపోయి పెన్షన్ కోసం ఆఫిస్ ల చుట్టూ తిరుగుతూ బాధపడుతున్నారు. అల్లు అర్జున్ మీద పెట్టిన దృష్టి..  కన్న..కనీసం తెలంగాణా ప్రజల సంక్షేమ కార్యక్రమాలు మీద దిష్టిపెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొక్కెరమల్లేష్ యాదవ్ కొండవేని మల్లిఖార్జున్,మారుతి కందుల వినోద్ మౌనిక్ భరత్, గవాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# 1962 సిబ్బందికి 18 నెలలుగా అందని వేతనాలు..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



18 నెలలుగా పశు సంచార వైద్య వాహనాల (1962) సిబ్బందికి వేతనాలు రాక ఇబ్బందులు పడుతు న్నారు.  నియోజకవర్గానికి ఒక వాహనం చొప్పున రాష్ట్రవ్యాప్తంగా 100 వాహనాలు మూగజీవాల ప్రాణా లు కాపాడేందుకు పనిచేస్తున్నాయి. అయితే ఇందులో పని చేసే సిబ్బందికి మాత్రం సకాలంలో వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సిబ్బంది పేర్కొంటున్నారు. 2017 నుంచి ఇప్పటివరకు వేతనాలు పెరగడం లేదని ఇంక్రిమెంట్లు లేవని కుటుంబ పోషణ భారంగా మారిందని వారు ఆవేదన చెందుతున్నారు. ప్రభుత్వం నుండి నిధులు విడుదల కాకపోవడంతో వేతనాలు చెల్లించలేకపోతున్నామని యాజమాన్యం తెలిపిందని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేసి తమను ఆదుకోవాలని పశు సంచార వైద్యసేవల డాక్టర్ మాళవిక, పారావీట్ పాల్, డ్రైవర్ రమేష్, హెల్పర్ రమేష్ లు ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల సమ్మెబాట పట్టనున్నట్లు వారు తెలిపారు.

# ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో రైతు మృతి

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన గొల్లపెల్లి నర్సయ్య (56) అనునతడు తన వ్యవసాయ భూమి లో గడ్డపారతో పొలం పనులు చేసుకుం టుండగా ప్రమాదావశాత్తు గడ్డపార సర్వీస్ వైర్ పై పడగా కరెంటు షాక్ తగిలి మరణించినాడని రాయికల్ ఎస్సై సుదీర్ రావు తెలిపారు. కాగా మృతిని భార్య గొల్లపెల్లి లింగు పిర్యాదు మేరకు కేసు నమోదు చ్టేసుకున దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా ముందస్తు క్రిస్మస్ వేడుకలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముందస్తు క్రిస్మస్ వేడుకలను పెద్దపల్లి లో ఘనంగా నిర్వహించారు. మంగళవారం పట్టణంలోని డీసెంట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిస్మస్ పండుగను అందరూ సంతోషంగా జరుపుకోవాలనిక్రిస్టియన్ మత అభ్యున్నతికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతంలోని చర్చిల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మత పెద్దలు, ఫాస్టర్స్, క్రైస్తవ సోదర సోదరీమణులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి,సంక్షేమానికి సమ ప్రాధాన్యత

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**సూర్య, వేములవాడ**

అభివృద్ధి సంక్షేమానికి ప్రజా ప్రభుత్వంలో సమ ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం వేములవాడ పట్టణంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 43 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను, 8 లక్షల 75 వేల విలువ గల 26 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ప్రభుత్వ విప్ పంపిణీ చేశారు. అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెసు ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతున్నామన్నారు. ఇప్పటికే మహిళా తల్లులకు ఉచితా బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆనాడు రైతులకు ఉచిత కరెంటు ప్రారంభించారని, మహిళలను లక్షాధికారులు చేయడానికి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభం చేశారన్నారు. రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతీ పేద వారికి మెరుగైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు



సుమారు 10 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలను మంజూరు చేయడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు 800 కోట్ల పైచిలుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందనీ తెలిపారు. మెరుగైన వైద్యం అందించడానికి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల సంఖ్యను పెంచడం జరుగుతుందన్నారు. రైతులను రాజుగా చేసే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని, అందులో భాగంగా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావలా పావల చేసారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తి కాకుండానే ఇంచుమించు 21 వేల కోట్లు మేర రైతు రుణమాఫీ చేసామన్నారు. సాంకేతికత కారణాలవలన ఆగిపోయిన వారికి కూడ తప్పకుండా రుణమాఫి చేస్తాం అని తెలిపారు. నియోజకవర్గంలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణానికి పెద్ద పీట వేస్తున్నామని, ఇప్పటికే మర్రిపల్లి రిజర్వాయర్, కలికోట సూరమ్మ చెరువు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. 2009 కంటే ముందే మన ప్రాంతంలో చంద్రుర్తి,రుద్రంగి,ఫాజుల్ నగర్ ప్రాజెక్టులను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గత పాలకులు మన ప్రాంతంలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పట్టించుకోలేదన్నారు. రాజన్న ఆలయం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నామని, కొన్ని అంశాలపై కొందరు ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని, ప్రజలు ఎవరు నమ్మవద్దని అన్నారు. జనవరి నుండీ రేషన్ దుకాణాల ద్వారా సన్నపు బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. త్వరలోనే రేషన్ కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,తహశీల్దార్ డి.సుజాత,ఎంపీడీవోలు రాజు మల్హోత్రా, శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాలకుర్తి పరశురాములు, చెరుకు శంకరయ్య, మానుకోట పర్వరములు, డిసిసి ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్,రూరల్ మండల అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ రంగు వెంకటేశం, సోయినేని కర్ణాకర్, సయ్యద్ ఆదిల్ పాషా, నీరటి మల్లేశం, చిలక ప్రభాకర్, రోమాల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా లీడ్ బ్యాంక్ ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్**

**సూర్య, రాయికల్**



భారత ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆర్థిక సేవల విభాగం ఆధ్వర్యంలో ఈనెల 15 నుంచి జనవరి 15 వరకు దేశవ్యాప్తంగా గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ జన సురక్షా భీమా పథకాలైన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన,ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన నమోదు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మూటపల్లి గ్రామంలో ప్రత్యేక శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా బ్యాంక్ లో లేదా పోస్టాఫీసు లో ఖాతా కలిగి ఉండి 18 సంవత్సరాల నుండి 70 సంవత్సరాల వయస్సు మధ్య కలిగిన వారందరూ ఈ పథకాలకు అర్హులని చెప్పారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజులకు ఎవరూ స్పందించవద్దని,ఒకవేళ సైబర్ మోసాల వల్ల డబ్బులు కోల్పోయినట్లు ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేసి కంప్లైంట్ చేయాలని కోరారు.రాయికల్ యూబీఐ మేనేజర్ నరేష్ మాట్లాడుతూ సహజ మరణం మరియు ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే ఆ కుటుంబ సభ్యులైన నామినీ కి కేంద్ర ప్రభుత్వం నమోదు చేయించుకోబడిన బ్యాంక్ ఖాతాలో రెండు లక్షల రూపాయలు జమ చేయడం జరుగుతుందని, అవయవం కోల్పోయిన సందర్భం ఉన్నట్లయితే ఒక లక్ష రూపాయలు ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని అవగాహన కల్పించి, గ్రామంలోని అర్హులైన వారందరికీ నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవదాస్,సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు నాగేంద్ర ప్రసాద్,నవీన్,వివొఏ రమ,బిసి పాయింట్ నిర్వాహకులు దివ్య,మహిళా సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# విధిగా అందరికీ హెల్త్ చెకప్ చేయాలి

**- డిప్యూటీ వైద్యాధికారి శ్రీనివాస్**

**సూర్య, సారంగాపూర్**

మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి విధిగా అందరికీ హెల్త్ చెకప్ చేయాలని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ అన్నారు .మంగళవారం మండల కేంద్రము లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ సంవత్సరంలో ఒకసారి బీపీ,షుగర్ టెస్టు చేయాలన్నారు.ఒపి సేవలు పెంచడంతోపాటు ఆరోగ్య కేంద్రానికి వచ్చే వారికి నాణ్యమైన వైద్య సేవలు అందేవిధంగా వైద్య సిబ్బంది చొరవ చూపాలన్నారు.ఆయన వెంట మండల వైద్యాధికారిని డాక్టర్ రాధ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కుద్దుస్,నర్సింగ్ ఆఫీసర్ దామోదర్,ల్యాబ్ టెక్నీషియన్ జలజ,వైద్య సిబ్బంది ఉన్నారు.

# అందరి సహకారంతోనే స్వచ్ఛత స్పెషల్ అవార్డు

**-ఆర్జీ-3 ఏరియా కు స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 బహుమతి**

**-జీఎం నరేంద్ర సుధాకర్ రావు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారి ఆదేశాల మేరకు సింగరేణి సంస్థలో అన్ని ఏరియాల వ్యాప్తంగా సెప్టెంబర్ 16వ తేదీ నుంచి 30వ తేదీ వరకు, అక్టోబర్ 02 వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా రామగుండం-3 ఏరియా 5వ ఉత్తమ ఏరియాగా ఎంపికయ్యింది. దీనికి సంబంధించి సోమవారం కొత్తగూడెంలో నిర్వహించిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ ప్రధాన వేడుకల్లో సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం చేతుల మీదుగా రామగుండం-3 ఏరియా తరపున ఏరియా పర్యావరణ విభాగం డీజీఎం పర్శరెడ్డి రాజారెడ్డి, ఓసీపీ-1 పర్యావరణ అధికారి కోలగురు కిషన్ బహుమతి అందుకున్నారు. మంగళవారం సెంటినరీ కాలనీ జీఎం కార్యాలయంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు కు అందజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 లో భాగంగా వివిధ గనులు, విభాగాలలో శుభ్రపరవాల్సిన స్థలాలను గుర్తించి, త్వరితగతిన వాటిని శుభ్రపరచడం, చెత్తను గుర్తించి తొలగించడం, సరియైన పద్ధతులలో కార్యాలయ రికార్డులను భద్రపరచడం, తదితర అంశాలపై నిర్వహించిన పోటీల్లో భాగంగా రామగుండం-3 ఏరియా 5వ ఉత్తమ ఏరియాగా ఎంపిక కావడం చాలా సంతోషమన్నారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# మానవాళిని రక్షించేందుకే ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చాడు

**- శాసనసభ్యులు రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**

సృష్టికర్తయైన యెహోవా సర్వమానవాళిని ప్రేమించి తన కుమారుడైన ఏసు క్రీస్తును మానవాళిని పాపము అనే శాపము నుండి రక్షించుటకు ఈ లోకానికి పంపినట్లు బైబిల్ బోధిస్తుందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం పట్టణంలోని ఒక ప్రైవేటు గార్డెన్స్ లో తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముందుగా క్రైస్తవ మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం, క్రిస్మస్ కేక్ ను కట్ చేసి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో సర్వమతాలకు సమానమైన సంపూర్ణ రక్షణ కల్పిస్తుందని అన్నారు. సర్వమత సమానత్వంలో ఎవరైనా ఇతర మతాలను కించపరిచే చర్యలకు పాల్పడితే ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. నిన్ను నువ్వు ప్రేమించినట్టుగానే పొరుగువారిని కూడా ప్రేమించమని క్రీస్తు ప్రబోధనల్లో సమస్త అంశాలు సంక్షిప్తమై ఉన్నాయని, ప్రతి ఒక్కరు ప్రేమతో జీవనం సాగించాలని కోరారు. దళిత క్రిస్టియన్ల సంక్షేమానికి, అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేపడుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం తహసిల్దార్ కుమారస్వామి, పాస్టర్ ఐజయ్య, పాస్టర్ సాత్విక్, పాస్టర్ నవీన్, పాస్టర్ లాజరస్, పాస్టర్ స్టీఫెన్ పాల్, పాస్టర్ అభిషేక్ పాల్, పోస్టర్ డానియల్, పాస్టర్ అబ్రహాము, పోస్టర్ సాంసన్ తదితరులతో పాటు ఐపీఎఫ్, యూసిపిఏ కు చెందిన అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# పారమిత విద్యాసంస్థలలో కన్నుల పండుగగా క్రిస్మస్ వేడుకలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు.వేడుకలలో భాగంగా చిన్నారులు చేసిన నృత్యాలు, పాడిన గీతాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. క్రిస్మస్ సందర్భంగా విద్యార్థులకు క్రిస్మస్ చెట్టు తయారీ, క్రిస్మస్ తాత బొమ్మ చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. క్రిస్మస్ తాత వేషధారణ పిల్లలను ఆకట్టుకుంది. క్రిస్మస్ తాత(శాంతాక్లాజ్) పిల్లలకు,ఉపాధ్యాయులకు క్రిస్మస్ గిఫ్ట్ అందజేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డా. ఈ ప్రసాదరావు తల్లితండ్రులకు,విద్యార్థులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంతర్జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ కు ఎంపికైనా ఇబ్రహీంపట్నం కరాటే విద్యార్థి

**సూర్య, ఇబ్రహీంపట్నం**



రానున్న జనవరి నెల 18, 19, 20, 21, 22 తేదీలలో 5 రోజుల పాటు గచ్చిబౌలి స్టేడియం హైదరాబాదులో జరగనున్న 50 వ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా, టోర్నమెంట్ 2025 జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, రాపోలు సుదర్శన్ మాస్టర్,రాష్ట్రా టెక్నికల్ డైరెక్టర్ దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షకు ఇటీవలే హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పరీక్షల్లో ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన అలకుంట్ల విశ్వంత్ ఎంపికయ్యారని జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ తెలిపారు. ఈ అంతర్జాతీయ బ్లాక్ బెల్ట్ పరీక్షా కార్యక్రమానికి జపాన్ దేశం నుండి విచ్చేయనున్న నలుగురు మాస్టర్ల సమక్షంలో నిర్వహించనున్నారు. వివిధ దేశాల నుండి కరాటే క్రీడాకారులు ఈ బ్లాక్ బెల్ట్ పరీక్షా, టోర్నమెంట్ పోటీలకు హాజరుకానున్నారు.బ్లాక్ బెల్ట్ పరీక్షా నిర్వహణ కార్యక్రమంలో తెలంగాణా రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు పవన్ కళ్యాణ్, నవీన్ లు పాల్గొన్నారు.